అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 31 డిసెంబర్ 2022 పేజీలు : 04

ఉమ్మడి జిల్లాల పోలీసు అధికారుల ఫైరింగ్ ప్రాక్టీస్..

- వెపన్స్ కండిషన్ టెస్టులో పాల్గొన్న ఇరు జిల్లాల కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు

ఫైరింగ్ చేస్తున్న పోలీసు ఉన్నతాధికారలు

అనంతపురం క్రైం, డిసెంబర్ 30 ప్రభాతవార్త

అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల పోలీసు అధికారులకు మన్నీల ఫైరింగ్ రేంజ్‌లో ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి నేతృత్వంలో జరిగిన ఫైరింగ్‌ప్రాక్టీస్ సందర్భంగా వెపన్స్ కండిషన్‌పై ఇరు జిల్లాల కలెక్టర్లు నాగలక్ష్మి, బసంత్‌కుమార్‌లు జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, అసిస్టెంట్ కలెక్టర్‌ప్రశాంతకుమార్, పుట్టపర్తి సబ్ కలెక్టర్ కార్తిక్ వెపెన్స్ కండిషన్ టెస్టింగ్‌లో పాల్గొన్నారు. ఇరు జిల్లాల ఎస్పీలు డాక్టర్ పక్కీరప్ప కాగినెలిల , రాహుల్ దేవ్ సింగ్‌లతోపాటు రెండు జిల్లాల అదనపు ఎస్పీలు డిఎస్పీలు ఫైరింగ్ ప్రాక్టీస్ చేశారు. ఎకె47, ఎఎల్ఎంజి, ఇన్సాస్, ఎస్ఎల్ఆర్ 303, వివిధ రకాల పిస్టోల్స్, కార్బైన్, తదితర ఆయుధాలతో పోలీసు అధికారులు ఫైరింగ్ ప్రాక్టీస్ చేయగా, ఇరు జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు వెపన్ కండిషన్ పై టెస్టు నిర్వహించారు. ప్రతి అధికారి అన్ని రకాల ఆయుధాల పట్ల పరిజ్ఞానం కలిగి ఉండాలని, వృత్తి నైపుణ్యాన్ని మెరుగు పరిచేందుకు ఇలాంటి ఫైరింగ్ ప్రాక్టీస్‌లు ఎంతగానో ఉపయోగపడు తాయని రెండు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు అభిప్రాయ పడ్డారు. ఫైరింగ్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులను సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఇరు జిల్లాల అదనపు ఎస్పీలు ఇ.నాగేంద్రుడు, రామకృష్ణప్రసాద్, హనుమంతు, పలువురు డిఎస్పీలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో యువగళాన్ని వినిపించేందుకు లోకేష్ వస్తున్నాడు

- పాదయాత్రలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి - మాజీ మంత్రి పరిటాల సునీత

మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం, డిసెంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో

టీడీపీజాతీయ ప్రధాన కార్యదర్శినారా లోకేష్ చేపట్టబోతున్న యువగళం పాదయాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపునిచ్చారు. జనవరి 27న కుప్పం నుంచి పాదయాత్ర ప్రారంభమవుతుందని, 400 రోజులు, 4వేల కిలోమీటర్లు ఈ పాదయాత్ర కొనసాగనుందన్నారు. ఈ పాదయాత్ర 100 నియోజకవర్గాల్లో జరుగుతుందని సునీత వివరించారు. కుప్పం నుంచి మొదలయ్యే ఈ పాదయాత్రలో యువతతో పాటు మహిళలు, అన్ని వర్గాల ప్రజల అండతో ముందుకు సాగుతారన్నారు. ఈ పాదయాత్రలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ 9686296862కు మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా పాదయాత్రలో పాల్గొనవచ్చని తెలిపారు. గతమూడున్నరేళ్ల కాలంలో వైసీపీ ప్రభుత్వం యువతకు చేసిన అన్యాయాన్ని, వివరిస్తూ నారా లోకేష్ ముందుకు సాగుతారన్నారు. ఇప్పటికే పరిశ్రమలు రాక చాల మంది నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతూన్నరని ఈ సమస్యలన్నింటిని లోకేష్ ప్రధానంగా ప్రస్తావిస్తారన్నారు.

మరి ఆ మరణాలకు మీరు బాధ్యులా..!

నెల్లూరు జిల్లా కందుకూరులో అనుకోకుండాజరిగిన ప్రమాదంలో ఎనిమిది మంది మరణిస్తే దానినికూడా వైసీపీ నాయకులు రాజకీయం చేస్తున్నారని పరిటాల సునీత ఆగ్రహంవ్యక్తం చేశారు. చంద్రబాబునాయుడు పబ్లిసిటీ వల్లనే మరణాలు అంటూ దుష్ప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు. కందుకూరు ఘటనకు చంద్రబాబు బాధ్యులు అయితే గతంలో జగన్‌తోపాటు ఆమె తల్లి విజయమ్మ, షర్మిల యాత్రల సమయంలో 8 మంది చనిపోయారని, మరి ఆ ఘటనలకు మీరు బాధ్యత వహిస్తారా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా ముఖ్యమంత్రి స్పందించాల్సిన కనీస బాద్యత లేదా అంటూ నిలదీశారు. ఇలా అన్నింటికీ రాజకీయం చేస్తున్న వైసీపీ నాయకులు వికృత చేష్టలను ప్రజలు గమనిస్తున్నారని సునీత అన్నారు.

రీ సర్వేని సజావుగా పూర్తి చేయాలి

- సర్వే, రెవెనూ, పంచాయితీ రాజ్ శాఖ అధికారులు సమిష్టిగా పనిచేయాలి - జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

పెనుకొండ, డిసెంబర్ 30 ప్రభాతవార్త

వైఎస్ఆర్ సిపి జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం కింద రీసర్వే సజావుగా నిర్వహించాలని, సర్వే, రెవెన్యూ, పంచాయితీ రాజ్ శాఖ అధికారులు సమిష్టిగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో వందేళ్ల తరువాత వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకం-2020పై తహశీల్దారులు, ఎంపిడిఓలు, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, ఈఓఆర్డిలు, విఆర్ఓలు, తదితరులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తిక్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వందేళ్ల తరువాత చేపడుతున్న భూ సర్వే ద్వారా భూ సమస్యల్లో నెలకొన్న సమస్యలను సజావుగా పరిష్కరించేందుకు ఇదొక మంచి అవకాశమన్నారు. స్పందనలో వచ్చే అర్జీల్లో 60, 70 శాతంపైగా భూ సమస్యలకు సంబంధించే ఉన్నాయన్నారు. ఈ సర్వే సజావుగా పూర్తి కావాలంటే సర్వే శాఖ, రెవెన్యూ శాఖ, పంచాయితీరాజ్‌శాఖ అధికారులు సమిష్టిగా పనిచేయాలన్నారు. దీని ద్వారా ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందన్నారు. డిసెంబర్ 2023 సంవత్సరం నాఇకి జిల్లాలోని 461 గ్రామాలలో రీ సర్వేను పూర్తి చేయాలన్నారు. శాశ్వతంగా బూ హక్కు కల్పించడం, భూములకు రక్షణ కల్పిస్తూ గ్రామ సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్‌లు జరిగే స్థాయికి తీసుకెళ్లాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, లక్ష్యం నెరవేరాలా చూడాలన్నారు. 22ఎ కింద ఎగ్జామిన్ చేసి దానిని తొలగించి అందించే భూ హక్కు పత్రం మాత్రమే అన్ని రకాల ట్రాన్సాక్షన్‌కు ఉపయోగపడుతుందన్నారు. భూ హక్కు పత్రం అందించిన తర్వాత ఆ భూమిపై సదరు వ్యక్తికి అన్ని విధాల సర్వహక్కులు ఉంటాయని, గ్రామ సచివాలయానికి వెళ్లిట్రాన్సాక్షన్‌కు అవకాశం ఉంటుందని, ప్రభుత్వ లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని బూమి ఓనర్ షిప్ విషయంలో ఒక తుది నిర్ణయం వచ్చేలా అందరూ కృషి చేయాలన్నారు. గ్రామ సచివాలయాల్లో విఆర్ఓలు ఎదుర్కొనే సమస్యలు, సర్వేలో, రెవెన్యూ శాఖలో వచ్చే సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించేందుకు రీ సర్వే అనేది ఒక మంచి అవకాశం అన్నారు. రీ సర్వేపై నిర్వహిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, రీ సర్వేలో డేటా ఎంట్రీ నుంచే సక్రమంగా సరిచూసుకోవాలన్నారు. రీ సర్వే సక్రమంగా జరిగేందుకు ప్రతి ఒక్కరు దృష్టి సారించాలని, ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సబ్ కలెక్టర్ కార్తిక్ మాట్లాడుతూ.. వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం కింద చేపట్టిన సర్వేలో ప్రతి దశలోనూ జాగ్రత్త వహించాలన్నారు. రీ సర్వేపై నిర్వహిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు, బూ రక్ష పథకం కింద రీ సర్వేలో పలు రకాల అంశాలపై అధికారులు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారులు, ఎంపిడిఓలు, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, ఈఓఆర్డిలు, విఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

హాజరైన అధికారులు

రాష్ట్రంలో, జిల్లాలో నియంత పాలన కొనసాగుతోంది

- గడపగడపకు తిరిగే మీకు నిర్బంధాలు లేవా - మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో ప్రభాకర్ చౌదరి

అనంతపురం అర్బన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

మీరు గడపగడపకు తిరిగితే లేని నిర్బంధాలు మాకెందుకని మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగాకోర్ట్ రోడ్డులో ప్రారంభమై, 17వ డివిజన్ అంతా.. ఇంటింటికి తిరుగుతూ, కరపత్రాలు అందిస్తూ ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ప్రజలు పెద్ద ఎత్తున స్పందించారు. ఇదేం ఖర్మ మాకంటూ, తమ సమస్యలను ఏకరువు పెట్టారు. సార్ మా ఓటు నీకే.. మీరు ఏసిన అభివృద్ధి మాకు గుర్తుందని పలువురు ఆటోడ్రైవర్లు పేర్కొన్నారు. 10 వేలు ఇస్తూ 11వేలు టాక్స్ రూపంలో కట్టించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తోపుడుబండ్ల చిరు వ్యాపారులు, సార్ ఒక్క ఛాన్స్ ఇస్తామని వైసీపీ ప్రభుత్వానికి ఓటు వేశాము. అనుభవిస్తున్నామని పేర్కొన్నారు. నిరుద్యోగ సమస్య తాండవిస్తోందని ప్రభుత్వ ఉద్యోగాలకు కొత్తనోటిఫికేషన్లు ఇవ్వడం లేదనినిరుద్యోగ యువత ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధికే మా ఓటు వేస్తామని ప్రజలు ముక్తకంఠంతో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ.. గ్రామ వాలెంటీర్లు ప్రభుత్వం నుంచి జీతాలు తీసుకుని గడపగడపకు ఎలా వెళతారని పేర్కొన్నారు. నగరంలో ఎమ్మెల్యేనియంత పాలన సాగుతోందని, మేముపర్యటించేవార్డులలో ముందే వాలెంటీర్లనుపంపి, ప్రజలను ఇంటినుంచి బయటకు రాకుండా నిర్బందిస్తున్నారనిపేర్కొన్నారు. హిట్లర్, ముస్సోలిని లాంటి నియంతలే కాలగర్భంలో కలిసిపోయారని, నియంతల పాలన సాగదని పేర్కొన్నారు. నిర్బందాలు పెట్టినా, కేసులు పెట్టిన తిరుగుతానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇలాగే ప్రవర్తిస్తే నగరంలో భారీ బహిరంగ సభ పెట్ట, అవినీతిని కడిగేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షులు మారుతికుమార్‌గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ గంపన్న, రాష్ట్రకార్యదర్శిలు ఆదినారాయణ, దేవర్ల మురళీ, అధికార ప్రతినిధులు సరిపూటి రమణ, నారాయణస్వామి యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు డిష్ నాగరాజు, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు వెంకటేష్‌గౌడ్, టిడిపి తెలుగుమహిళ రాష్ట్రప్రధాన కార్యదర్శిటి.స్వప్న, నగరఅధ్యక్షురాలు వి.విజయ శ్రీరెడ్డి, మైనార్టీ అధ్యక్షులు సాలార్‌బాషా, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి టి.స్వప్న, నగర అధ్యక్షురాలు వి.విజయశ్రీరెడ్డి, మైనార్టీ అధ్యక్షులు సాలార్‌బాషా, తెలుగుయువత ప్రధాన కార్యదర్శి సుధాకర్‌యాదవ్, బిసి సెల్‌ప్రధాన కార్యదర్శి శ్రీధర్, బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకటనారాయణ, నగర కార్యదర్శి ముక్తియార్, టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేష్, టిఎన్‌టియుసి, అధికార ప్రతినిధి పెద్ద మారెప్ప, ఉపాధ్యక్షులు గుర్రం నాగభూషణ, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బంగినాగ, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంఘ తేజశ్విని, మాజీ కార్పోరేషన్ డైరెక్టర్ బుల్లె శివబాల, ఈడిగ సాధికారిక సమితి రాష్ట్ర నాయకులు గోపాల్ గౌడ్, బిసి సెల్ నగర అధ్యక్షుడు సిమెంట్ పోలన్న, తెలుగు యువత నాయకులు బొమ్మినేని శివ తదతరులు పాల్గొన్నారు.

2024లో వైయస్ఆర్‌సీపి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుదాం -మంత్రి

- సచివాలయ వాలెంటీరు వ్యవస్థద్వారా మరింత చేరువగా సంక్షేమఫలాలు

- కార్యకర్తల సమన్వయంతో వాలెంటీర్లు పనిచేయండి

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఉషాశ్రీచరణ్

బ్రహ్మసముద్రం డిశంబర్ 30 ప్రభాతవార్త,

2024లో వైయస్ఆర్‌సీపి గెలుపేలక్ష్యంగా ముందుకుసాగాలని స్త్రీశిశు సంక్షేమశాక మంత్రి ఉషాశ్రీచరణ్ అన్నారు.మండలంలోని బ్రహ్మసముద్రం సర్పంచ్ వ్యవసాయక్షేత్రంలో కన్వినర్ బసవరాజు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సచివాలయ కన్వినర్,గృహసారధులు సమన్వయ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పైసీపి ప్రభుత్వంలో పేద ధనిక అన్నా తేడాలులేకుండా సంక్షేమఫలాలు అందించిన ఘనత వైసీపి ప్రభుత్వంది అన్నారు పార్టీలకు అతీతంగా సంక్షేమఫలాలు అందించడంలో ముఖ్యపాత్ర వహించిన వాలెంటీరు వ్యవస్థకు ధన్యవాదాలు తెలిపారు సచివాలయ ఉద్యోగులు,వాలెంటీరులకు అనుగుణంగా వాలెంటీరుతో సమన్వయంతో సంక్షేమఫలాలు ప్రజలకు అందించాలన్న ఉద్దేశంతో మన సీయం అని అన్నారు.జగన్ అన్న ప్రవేశపెట్టిన వాలెంటీరు వ్యవస్థ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్‌పిటీసి ప్రభావతి, జిల్లా సహకార బ్యాంక్ డైరెక్టర్ రామాంజినేయులు,ఎంపిపి కంభం చంద్రశేకర్‌రెడ్డి మాట్లాడుతూ మండలానికి సరైన రహదారులు లెక ఇబ్బందులు పడుతున్నామని ప్రజలవద్దకు వెళ్ళాలంటే రోడ్లపై ప్రజలు నిలదీస్తారని ఎన్నికలకు ముందే మండలంలోని అన్నిరోడ్లు,బీటీపికి సాగునీరు

కార్యక్రమానికి హాజరైన కార్యకర్తలు వాలెంటీర్లు

జగన్‌అన్న సచివాలయ కన్వినర్‌లు 2 మగవారు ఒకరు మహిళలను ప్రతి సచివాలయ పరిదిలో పనిచేసి సంక్షేమఫలాలు ప్రజలకు అందుతున్న తీరును పరిశీలించి పార్టీని డలోపేతంపై ప్రజలకు పథకాలను ప్రజలకు వివరించి పార్టీని గెలుపె లక్ష్యంగా మనమందరం కలిసికట్టుగా ప్రమిద్దాం అందించే కార్యక్రమంను చేపట్టాలని మంత్రిగారికి,జిల్లా ఇన్‌చార్జ్ పైలా నరశింహయ్యకు విన్నవించుకొన్నారు ఈ కార్యక్రమంలో మండలంలోని కార్యకర్తలు, నాయకులు,వాలెంటీర్లు,సచివాలయ కన్వినర్‌లు తదితరులు పాల్గొన్నారు.

అర్హులెవరికీ అన్యాయం జరగదు

- ప్రతిపక్షాల మాటలు నమ్మవద్దు.. - అందరికీ న్యాయం చేయాలన్నదే.. సీఎం జగన్ సంకల్పం - ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

వృద్ధురాలితో ఆప్యాయంగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, డిసెంబర్ 30 ప్రభాతవార్త

పింఛన్ల తొలగింపులో అర్హులెవరికీ అన్యాయం జరగదని, ప్రతిపక్ష నేతల మాటలు నమ్మవద్దని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి లబ్దిదారులకు సూచించారు. నగరంలోని 49, 50 డివిజన్ల కార్పోరేటర్లు మునిశేఖర్, శేఖర్‌బాబులతో కలిసి అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకరామిరెడ్డి శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు అందుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇదే సందర్భంలో స్థానికుల నుంచి సమస్యలు అడిగితెలుసుకున్నారు. ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. పేదలందరికీ న్యాయం చేయాలన్నదే సీఎం జగన్ సంకల్పం అన్నారు. అందులో భాగంగానే అర్హులందరికీ ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. అయితే సంక్షేమ పథకాలలో సహజంగా నిర్వహించే రీ వెరిఫికేషన్ ప్రక్రియలు నిర్వహిస్తుంటే పెన్షన్లను తొలగిస్తున్నారని ప్రతిపక్ష పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. 2019 నాటికి రాష్ట్రంలో 39 లక్షల పింఛన్లు వస్తుంటే.. నేడు రాష్ట్రంలో 65 లక్షల మందికి పింఛన్లు అందుతున్నాయని సుపరిపాలన అందించాలన్న దానికి ఇంతకంటే నిదర్శనం ఏముంటుందని ఆయన ప్రశ్నించారు. అర్హులెవరికీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్యాయం జరగదని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి భరోసా కల్పించారు. కార్యక్రమంలో మేయర్ మహ్మద్ వసీంతోపాటు డిప్యూటీ మేయర్లు పలువురు నేతలు పాల్గొన్నారు.

ఫుడ్ పాయిజన్ ఘటనలో ఐదుగురి తొలగింపు

మరో ఇద్దరు బదిలీ

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

ఈనెల 23వ తేదీ శింగనమల కేజీబీవీలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనలో ఐదు మంది ఉద్యోగులను తొలగించారు. మరో ఇద్దరిని బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు. అందులో అసిస్టెంట్ కుక్ పుల్లమ్మ, నైట్ వాచ్‌మెన్ రాజమ్మ, ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, అటెండర్ అంజనమ్మ, డే వాచ్‌మెన్ పద్మావతిలను ఉద్యోగం నుంచి శాశ్వతంగా తొలగించారు. అలాగే అకౌంటెంట్ రమాదేవి, అసిస్టెంట్ కుక్‌లను అడ్మినిస్ట్రేషన్ గ్రౌండ్స్ కింద మరొక కేజీబీవీకి తొలగించారు. అయితే రెండో సారి ఫుడ్ పాయిజన్ అయినప్పుడు డ్యూటీలో ఒక టీచర్ వుంది. కానీ ఆమెపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అంతేకాకుండా మొదటి సారి ఘటన జరిగినప్పుడు ఎస్‌వోపై చర్యలు తీసుకున్నారు. కానీ రెండోసారి ఫుడ్ పాయిజన్ జరిగినప్పుడు ఇన్‌చార్జ్ ఎస్‌వోపై విద్యాశాఖ-సమగ్రశిక్ష అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు.అంతే కాకుండా రెండో ఘటనలో ఇద్దరు ఉద్యోగులను మరొక కేజీబీవీకి బదిలీ చేశామని చెబుతున్నారే కానీ ఏ కేజీబీవీకి బదిలీచేశారన్నది స్పష్టంగా తెలియజేయ పోవడం పలు అనుమానాలకు దారి తీస్తుంది. దీనినిబట్టిచూస్తే కొందరి ఒత్తిడి వలనే అధికారులు ఈవిధంగా చర్యలుతీసుకోవాలని ఉన్నతాధికారులకు ప్రతిపాదించినట్లు విద్యాశాఖ-సమగ్రశిక్షలోని ఉద్యోగులు గుసగుసలాడుతున్నారు.

ఎమ్మెల్యే మాలగుండ్ల చేతుల మీదుగా వార్త దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మాలగుండ్ల

గోరంట్ల, డిసెంబర్ 30 ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కొండాపురం పంచాయతీలో నిర్వహించిన గడపగడప కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చలమయ్యగారిపల్లిలో వార్త తెలుగుజాతీయ దినపత్రిక 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ చేతుల మీదుగా గోరంట్ల మండలం వార్త రిపోర్టర్ ఎ.వి.శివారెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వార్త దినపత్రిక ప్రజాదరణ పొందిన పత్రిక ప్రజలకు, ప్రభుత్వాలకు వారధిలా నిలవాలని ఇంకా మెరుగైన వార్త కథనాలు వ్రాసి ఉన్నత శిఖరాలకు ఎదగాలని వార్త దినపత్రికకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్య క్రమంలో సెంట్రల్‌బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, ఎంపిపి ప్రమీలమూర్తి, మండల కన్వీనర్ లక్ష్మినరసప్ప, వైస్ఎంపిపి నాగభూషణంరెడ్డి, మాజీ ఎపి ఎన్‌జిఒ ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, సర్పంచులు ఆంజనేయులు, అనిత వెంకటరమణ, ప్రభావతి ఆది, ఉపసర్పంచులు బుల్లెట్ బాబు, శ్రీనివాసులు, మోటర్ల సుధాకర్‌రెడ్డి, నరసింహారెడ్డి (సమర), శంకర్‌రెడ్డి, బాబురెడ్డి, దివాకర్‌రెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలపై జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా

- ప్రశాంతి నిలయం చుట్టూ ఎటువంటి డిజెలకు అనుమతిలేదు

- డ్రంక్‌అండ్ డ్రైవ్‌పై స్పెషల్ డ్రైవ్... ప్రత్యేక చెక్‌పోస్టుల ఏర్పాటు

- ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్

జిల్లా ఎస్‌పి రాహుల్ దేవ్ సింగ్

పుట్టపర్తి, డిసెంబర్ 30, ప్రభాతవార్త

ఆంగ్ల నూతన సంవత్సర వేడుకల దృష్ట్యాలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్ తెలిపారు. కొద్దిరోజులుగా కోవిడ్ మహమ్మారి మళ్లీ విజృంభిస్తున్న తరణంలో ప్రజలంతా జాగ్రత్తవహించాలని, ముఖ్యంగా రహదారులపై కేక్ కటింగ్, హోటళ్ళు దుకాణాలు, వ్యాపార సంస్థలు నిర్ణీత సమయంలో ఖచ్చితంగా మూసివేయాలని, మద్యంకు అనుమతి లేదని, మత్తుపానీయాలు సేవించినా, అందుకు ఏర్పాట్లు సమకూర్చినా చట్టపరంగా చర్యలు తప్పవన్నారు. డ్రంక్ అండ్‌డ్రైవ్‌పై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని, ప్రధాన పట్టణాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీ చేస్తామన్నారు. ప్రశాంతి నిలయం చుట్టూ ఎటువంటి డిజెలకు గానీ, భారీ శబ్దాలు వచ్చే కార్యక్రమాలకు గాని అనుమతి లేదని, మద్యం మత్తులో వాహనాలు నడపటమేకాకుండా వాటికి సంబంధించిన సైలెన్సర్లు తొలగించి అధిక శబ్దాలతో ఇబ్బంది పెడితే అటువంటి వారిపై చట్టపరంగా చర్యలు తప్పవన్నారు. వీటితోపాటు బైక్‌రేస్‌లు, త్రిబుల్ రైడింగ్, మైనర్ రైడింగ్‌పై కూడా ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ప్రభుత్వ ఆస్తులకు నష్టం చేకూరిస్తే అటువంటి వారిపట్ల కఠిన చర్యలు తప్పవన్నారు. డిసెంబర్ 31వ తేది రాత్రి 30 పోలీసు యాక్టు అమలులో ఉంటుందన్నారు. అందరిశ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ప్రజలు పోలీసులతో సహకరించాలని కోరారు.

దోచుకొని దొరల్లా తిరుగుతున్నారు - ఉమా

-ఇదేంఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్న ఉమా

-ఇసుకే బంగారంగా పేదలకు అందని ద్రాక్షలాగా మారింది

నాగిరెడ్డిపల్లి,భైరసముద్రంలో ఇదేంఖర్మ రాష్ట్రానికి కార్యక్రమ దృశ్యం

బ్రహ్మసముద్రం డిశంబర్ 30 ప్రభాతవార్త, : మండల కేంద్రంలోని నాగిరెడ్డిపల్లి, భైరనముద్రంలో కళ్యాణదుర్గం తెదేపా ఇన్చార్జ్ ఉమామహేశ్వరనాయుడు ఇదేంఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొని కరపత్రాలు అందిస్తు నాగిరెడ్డిపల్లిలో గ్రామంలో మురుగునీరు నిలిచినా ప్రజాప్రతినిధులకు పట్టదా అని ప్రశ్నించారు.ఒకవైపు ప్రకృతి సంపద ఇసుకను దోచుకొంటూ దోరల్లా తిరుగుతున్నారని సామాన్య ప్రజలకు ఇసుక బంగారంగా మార్చి ఇసుకను కర్నాటకాకు తీసుకెళ్ళి పబ్బం గడుపుకొంటున్నారని మండిపడ్డారు వైసీపి అసమర్ధపాలనపై ప్రజలకు వివరించారు కార్యకర్తలు వైసీపి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు ప్రజలకు సంక్షేమఫలాలు కోతలు కోసే కార్యక్రమాలను అడ్డుకోవాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు అనంతరం చంద్రబాబునాయుడు ఇదేంఖర్మ కార్యక్రమంలో భాగంగా నెల్లురు జిల్లా కందుకూరులో ఇదేంఖర్మ కార్యక్రమంలో తొక్కిసలాటలో 8మంది మృతి చెందిన ఘటనకు మృతుల కుటుంభాలకు టీడీపి తరుపున ఆర్థికసాయం ప్రకటించి పార్టీ కార్యకర్తలకు అండగావుంటుందని నిరూపించుకొన్నారని అన్నారు,ఈ కార్యక్రమంలో కన్వినర్ శ్రీరాములు కార్యకర్తలు పాల్గొన్నారు

భక్తిశ్రద్ధలతో అన్వరానందబాబా దీక్షాపరుల బిక్షాటన

శ్రీ సద్గురు అన్వరానంద బాబా దీక్షల్లో భాగంగా బిక్షాటన చేస్తున్న భక్తులు

కళ్యాణదుర్గం -ప్రభాతవార్త : స్థానిక శ్రీ సద్గురు అన్వరానంద బాబా దీక్షలు స్వీకరించిన భక్తులు దీక్షా విరమణకు ముందు రోజైన శుక్రవారం దీక్షా నియమాల్లో భాగంగా నేను అనే అహంను విడనాడేందుకు పేద,ధనిక బేధాల్లేకుండా సామాన్యుల్లాగా బిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక శ్రీ సద్గురు అన్వరానందబాబా ఆశ్రమం నుండి బాబా చిత్రపటాన్ని పుష్పాలతో, పూలమాలలతో అలంకరించిన వాహనంలో పట్టణ పురవీధుల్లో ఊరేగింపు సాగుతుండగా. వాహనం ముందున్న భజనబృందం బాబా గీతాలు అలపిస్తుండగా, దీక్షాపరులు జోలెలు పట్టుకుని ఇళ్లముందు నమో అన్వరానందాయ నమః,"భవతీ బిక్షాందేహి" అంటూ అర్థిస్తూ బిక్షను స్వీకరించారు. శ్వేతవస్త్రాలు ధరించిన బాబా దీక్షాపరులకు పట్టణంలో పలువురు భక్తిశ్రద్ధలతో బిక్షను అందజేయడం విశేషం. శ్రీ సద్గురు అన్వరానందబాబా దీక్షలంటే ఎంతో కఠినమైన నియమాలతో ఏకపూట భోజనంతో నిత్యం గురుధ్యానంలో సాగే దీక్షల పట్ల పట్టణంలో ఒక ప్రత్యేకత ఉండటంతో బిక్షాటనలో పట్టణ ప్రజలు కూడా సద్భక్తితో సహకరించారు. ఇలాసాగిన దీక్షాపరుల బిక్షాటన సాయంత్రంశ్రీసద్గురు అన్వరానందబాబా ఆశ్రమం చేరుకుంది. ఈ కార్యక్రమంలో మైసూరు సర్వధర్మ ఆశ్రమ పీఠాధిపతులు శ్రీసద్గురు మమతమ్మ అమ్మవారి స్వీయ పర్యవేక్షణలో భక్తి ప్రవత్తులతో సాగింది. దీక్షాపరులతో పాటు బాబా భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు

కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్‌మురళీ కృష్ణ

రాయదుర్గం, డిసెంబర్ 30 ప్రభాతవార్త : మండల పరిధిలోని కొంతానపల్లి ఆర్.బి వంక, నియోజకవర్గ పరిధిలోని డి హిరేహాల్ మండలం మురడి గ్రామంలో సేవ్ విజన్ఐ కేర్ రాయదుర్గం డాక్టర్ మురళీ కృష్ణ ఆధ్వర్యంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న సుమారు 1100 మంది విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు ప్రాజెక్ట్ దృష్టి వారి సహకారంతో బుధ, శుక్రవారం వరకు ఉచితంగా నిర్వహించారు. కంటి చూపుతో బాధపడుతున్న 124 మంది విద్యర్థులకు కంటి అద్దాలు పంపిణీ చేస్తామని సేవ్ విజన్ ఐకే ర్, ప్రాజెక్ట్ దృష్టి సిబ్బంది తెలిపారు. 46 మంది విద్యార్థులకు శస్త్ర చికిత్స అవసరం ఉన్నట్లు గుర్తించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హనుమంత్‌రెడ్డి, ప్రజాక్ట్ మేనేజర్ లలితకుమార్‌రెడ్డి, హరీష్, దేవేందర్‌గౌడ్, లత, జయరామ్ తదితరులు పాల్గొన్నారు.

మూడున్నర ఏళ్లలో జగన్‌రెడ్డి ప్రభుత్వం వల్ల ప్రజలు అన్యాయాన్ని గుర్తిస్తున్నారు.

టిడిపి పట్టణ అధ్యక్షులు పసులేటి నాగరాజు

సమావేశంలో మాట్లాడుతున్న పసులేటి నాగరాజు

రాయదుర్గంటౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టి మూడున్న ఏళ్లలో ప్రజలు అష్ట కష్టాలు పడుతూ జగన్ చేస్తున్న అన్యాయాన్ని గుర్తిస్తున్నారని రాయదుర్గం టిడిపి పట్టణ అధ్యక్షులు పసుపులేటి నాగరాజు విమర్శించారు. శుక్రవారం టిడిపి నాయకులతో కలిసి రాయదుర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అవినీతి, అక్రమాలకు ప్రజల్లో ఎండగట్టేందుకు, యువత హక్కులపై ప్రజా సమస్యలపై పోరాటాలు చేసేందుకు జనవరి 27వ తేదీన యువ గళం పేరుతో పాదయాత్ర నిర్వహిస్తున్నారన్నారు. సీయం జగన్ నిరంకుశ వికృత శ్రేష్టల వల్ల రాష్ట్రంలో పారిశ్రామిక వేత్తలు ముందుకు రావడం లేదని, రాష్ట్రానికి రావాల్సిన పరి శ్రమలు పక్క రాష్ట్రాలకు తరలిపోయాయన్నారు. జగన్ దురా మ్గర్గపు పాలన గురించి ప్రజలకు తెలియజేయడానికి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ బాబు పాదయాత్ర నిర్వహిస్తున్నారని తెలిపారు. పాదయాత్రకు పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు, శ్రేయోభిలాసులు పాల్గొన్నాలని పిలుపు నిచ్చారు. ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి విలేకర్లపై చేసిన హెచ్చరికలపై ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. వాస్తవాలు రాసిని ఏబిఎన్ ఆంధ్రజ్యోతి విలేకరిపై ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి పట్టపగలే దాడులకు పాల్పడింది వాస్తం కాదా అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్త దాసరి నవీన్ కర్నాటక నుంచి అక్రమ మద్యం విక్రయిస్తున్నట్లు తెలిసిందని దీంతో టిడిపి పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కురుబ హనుమంతు, జిల్లా అధికార ప్రతినిధి పోరాళ్ల పురుషోత్తం, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు గాజుల వెంకటేసులు, జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షులు కాటా వెంకటేసులు, జిల్లా బిసి సెల్ అధికార ప్రతినిధి సురేంద్ర, ఉస్మాన్ ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు మల్లి, క్లస్టర్ ఇంచార్జ్ కాలవ సనన్న, వేణు, వై. వెంకటేసులు, సిమెంట్ శీనా, కేపి దొడ్డి నాగరాజు, బుదూరు తిప్పేస్వామి, కొండాపురం శ్రీనివాసులు యువత రమేష్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనాల వేలం

బ్రహ్మసముద్రం డిశంబర్ 30 ప్రభాతవార్త, : మండలంలోని వివిదకేసుల్లో పట్టుబడ్డ 12 ద్విచక్రవాహనాలను 31 తేదీ శనివారం మధ్యహ్నం 2 గంటలకు ఎన్ఫోర్స్‌డెంట్ డైరెక్ట్ర్ అనంతపురం వారిచే వాహనాలను బహిరంగ వేలం నిర్వహించనున్నట్టు యస్ఐ పరశురాముడు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు అశక్తివున్నవారు 3000 దరావతు రుసుము చెల్లించి వ్యాలంలో పాల్గోనాలని తెలిపారు.

శాతవాహన ఇస్పాత్‌లో స్థానికులకు పని కల్పించండి

- జిల్లా సిఐటియు అధ్యక్షులు నాగమణి

యాజమాన్యానికి అర్జీ ఇస్తున్న దృశ్యం

బొమ్మనహాల్, డిసెంబర్ 30 ప్రభాతవార్త : మండల పరిధిలోని శాతవాహన ఇస్పాత్ కర్మాగారంలో స్థానికులకు పని కల్పించాలని శుక్రవారం సిఐటియు జిల్లా అధ్యక్షురాలు నాగమణి డిమాండ్ చేశారు. కురవహళ్లి, సిద్దరాంపురం, చంద్రగిరి, బొమ్మనహాళ్, హరే సముద్రం గ్రామాల నుంచి హమాలీలు గత నాలుగు నెలల నుంచి రోజు కర్మాగారానికి వస్తున్నారని, అలాంటి దిన కూలీలను గత 10 రోజుల నుంచి పనిలోనికి రానివ్వకుండా నిలిపివేశారని శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో రాత పూర్వకమైన అర్జీ శాతవాహన యాజమాన్యానికి అందజేశామన్నారు. అనంతరం వారుమాట్లాడుతూ.. స్థానికంగా విద్యావంతులైన వారికి వారివారి విద్యా అర్హతను బట్టిఉద్యోగాలు కల్పించాలని, గతంలో శాతవాహన ఇస్పాత్‌లో పనిచేసి అర్థాంతరంగా ఆపివేసిన వారికి రావాల్సిన బకాయిలు చెల్లించాలని, వారికి తిరిగిఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. శాతవాహన ఇస్పాత్ పరివాహక ప్రాంతంలోగల రైతులకు కర్మాగారం నుంచి వెలువడే దుమ్ము, దూళి వ్యర్థపదార్థాల వల్ల పంట నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారంచెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు సిఐటియు మండల కమిటీ మెంబర్లు, హమాలీలు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

కౌమార బాల బాలికల ఆరోగ్యంపై అవగాహన - డా.గీతా భార్గవి

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

బొమ్మనహాల్, డిసెంబర్ 30 ప్రభాతవార్త : మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో శుక్రవారం కౌమార బాల, బాలికల ఆరోగ్యంపై డాక్టర్ గీతా భార్గవి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గ్రామంలోని కిషోర్ బాల బాలికలు (11 నుంచి 19 సంవత్సరాలు) వారు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, తప్పనిసరిగా రాగి, జొన్న, చిరుధాన్యాలు తీసుకోవాలని, శారీరక, మానసిక ఎదుగుదలకు అవి ఎంతో ఉపయోగపడుతాయని వారు అన్నారు. బాల్య వివాహాలు చేయరాదని, చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేయడం వల్ల రక్తహీనతతోపాటు మాతృమరణాలు జరిగే అవకాశం ఉంటుందని, పుట్టబోయే శిశువులు అంగవైకల్యం, మానసిక వైకల్యంతో పుడతారన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులుచేయించుకోవాలని, ప్రతి రోజు వైద్యపరీక్షలు చేయించుకోవాలని, ప్రభుత్వంనుంచి వచ్చే పథకాలు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. వారితోపాటు ఎంఎల్‌హెచ్‌పి అలివేలు, ఏఎన్ఎం ఎర్రమ్మ, హెల్త్ అసిస్టెంట్ వెంకటరమణ, ఆశావర్కర్లు గంగమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

అల్లర్లు చేస్తే చర్యలు

హిందూపురం టౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త : నూతన సంవత్సరం వేడుకల పేరుతో రోడ్లపై అల్లర్లు చేస్తే చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. డిసెంబర్ 31న నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా రహదారులపై కేక్ కటింగ్, డిజెలు, బహిరంగప్రదేశాల్లో మద్యం సేవించడానికి అనుమతి లేదని, 31న రహదారులపై ఎక్కడికక్కడ డ్రంక్ అండ్‌డ్రైవ్ టెస్టులు, వాహనాల తనిఖీలు చేపడతామని పోలీసులు తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

నారా లోకేష్‌బాబు పాదయాత్రను విజయవంతం చేద్ధాం - తెలుగుతమ్ముళ్లు

ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద నారాలోకేష్ పాదయాత్ర విజయవంతంకు సంఘీభావం ప్రకటిస్తున్న తెదేపా గుంతకల్లు శ్రేణులు.

గుంతకల్లు, డిసెంబర్ 30 ప్రభాతవార్త : రాష్ట్రంలో తెలుగుతేజం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు తన్వంలో ప్రారంభించనున్న పాదయాత్రను విజయవంతం చేయాల్సిన భాధ్యత ప్రతి ఒక్క తెలుగుతమ్ముడికి ఉందని రాష్ట్ర బిసి సెల్ అధికార ప్రతినిధి ఆర్.పవన్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్ ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయంలో ఆయన నేతృత్వంలో పార్టీ శ్రేణుల, తెలుగుతమ్ముళ్లచే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు,దివంగతనేత, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహం వద్ద, అలాగే రాజ్యాంగకర్త డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహంలకు పూలమాలలను వేసి త్వరలో యువగళం పేరుతో ప్రజలను చైతన్యవంతం చేసేందుకు నారా లోకేష్‌బాబు ప్రారంభించనున్న పాదయాత్ర విజయవంతం కావాలని సంఘీభావం ప్రకటించిన తదుపరి ఆయన పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ శ్రేణులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాచైతన్యంతో తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం పొందాలన్న పిలుపుగా తెలుగుదేశం పార్టీ శ్రేణిగా రాష్ట్రంలో దాదాపు 400రోజులు 4వేల కిలోమీటర్ల మేర పాదయాత్ర చేపట్టి ప్రజలను టిడిపి ప్రభుత్వం పట్ల చైతన్యవంతం కల్గించాలన్న కాంక్షగా పాదయాత్రను చేపట్టడంను స్వాగతిస్తున్నామన్నారు. తమ పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడును మరోమారుగా ముఖ్యమంత్రి అవకాశం కల్పించాలని కోరుతూ పాదయాత్రలో రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమం దిశగా ప్రభుత్వపాలన సాగించే లక్ష్యం ఒక్క తెలుగుదేశం పార్టీకి మాత్రమే సాధ్యమన్న సత్యాన్ని చాటనున్నారన్నారు. ఒక్క అవకాశం అంటూ మోసపూరిత వాగ్దానాల హామీలతో వంచనచేస్తూ గత మూడున్నర యేళ్లుగా వైకాపా ప్రభుత్వం ఏర్పాటుతో ఓ సైకో తీరులో ముఖ్యమంత్రిగా జ"గన్" రెడ్డి పాలన సాగిస్తూ అటు ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాల పంపిణీలో జాప్యం, సిపిఎస్ రద్దు చేయడం వంటి హామీల నెరవేర్పుటలో పూర్తిగా వైఫల్యం దిశగాను, ఇటు సామాన్య మధ్య తరగతి ప్రజల నడ్డివిరిగేలా అధిక ధరలుగా నిత్యవసర సరుకుల విక్రయాలుగా సాగిస్తూ నూతన పన్నుల విధింపు చర్యలకు పాల్పడుతూ విధ్యుత్ వినియోగం బిల్లులు, ప్రయాణాల బస్సు చార్జీల పెంపుదల నిర్ణయాలతో ప్రతి ఇంటా మేనమామనంటూ ఆయా కుటుంబాల పాలిట శకుని పాత్ర గుర్తుకు వస్తుండటం భాధాకరంగా ఉందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఆయా పథకాల లబ్దిదారుల పాలిట శాపంగా వాలంటీర్ల వ్యవస్థతో ప్రభుత్వ పథకాల లబ్దిలో కోతలు వేస్తూ వారి వెలుగుల్లో చీకటి నింపుతున్న దిశగా జ"గన్" రెడ్డి సారథ్యంలోని వైకాపా రాక్షసపాలన సాగిస్తున్న తీరుపై తమ నాయకుడు నారా లోకేష్‌బాబు చేపట్టిన పాదయాత్ర ద్వారా ప్రస్తుత వైకాపా ప్రభుత్వంలోని వైఫల్యాల పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పట్టణ, మండల శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు

-ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎంఎల్‌సి

హిందూపురం, డిసెంబర్ 30 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యావ్యవస్థలో విప్లవాత్మకమార్పులు తీసుకొచ్చారని ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని నింకంపల్లి శారద పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో విద్యావ్యవస్థ అభివృద్ధి చెందిందని, నాడు - నేడు, అమ్మఒడి, విద్యాకానుకతో పాటు విద్యార్థులకు ఎన్నో పథకాలను ముఖ్యమంత్రి ప్రవేశపెట్టారని పేద విద్యార్థులకు ఉన్నతవిద్య అందించాలనే ఉద్దేశ్యంతో పథకాలు ప్రవేశపెట్టారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్‌గని, మారుతిరెడ్డి, మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, ఎంఇఒ గంగప్ప, ప్రధానోపాధ్యాయులు పెన్నోబులేసు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

కెజిబివి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

విద్యార్థులకు ట్యాబ్‌లు అందచేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నారాయణ

వరిగి, డిసెంబర్ 30 ప్రభాతవార్త : కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాలలో శుక్రవారం పెనుకొండ ఎమ్మెల్యే శంకర్‌నారాయణ 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సాంకేతిక పెంపొందించుకోవడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ట్యాబ్‌లు అందచేయడం జరుగుతోందని ఆయన తెలియచేశారు. ఈ కార్య క్రమంలో ఎంఇఒ, తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్ర విజయవంతం చేద్దాం

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

హిందూపురం టౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త : జనవరి 27న కుప్పం నుండి ప్రారంభం కానున్న నారా లోకేష్ పాదయాత్రను విజయవంతం చేద్దామని టిడిపి నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో వారు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేపట్టే నారా లోకేష్ పాదయాత్రలో ప్రతి ఒక్కరు పాల్గొనాలన్నారు. పాదయాత్ర హిందూపురం నియోజకవర్గం మీదుగా సాగుతుందని ప్రభుత్వ వైఫల్యాలు ఎండగడుతూ 2024లో టిడిపిని అధికారంలోకి తేవడమే లక్ష్యంగా ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త కృషిచేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు జెవిఎస్ అనిల్‌కుమార్, నాగరాజు, కొల్లకుంట అంజనప్ప, రామాంజినమ్మ, జెపికె రాము, షఫి, డిఇ రమేష్, చంద్రమోహన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిటాల శ్రీరామ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలుమానుకో

- మండల వైకాపా నాయకులు ఫైర్

మాట్లాడుతున్నమండల వైసీపీ నాయకులు

కనగానపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం మండల వైఎస్ఆర్‌సిపి నాయకులు మాట్లాడుతూ.. పరిటాలకుటుంబం 25 సంవత్సరాలు పదవులను అనుభవించి నియోజకవర్గాన్ని అధికారంలోకి నెట్టారని ఇప్పుడు గ్రామాల్లో తిరుగుతూ కులాల్లో చిచ్చు పెడుతున్నారని తీవ్రంగా విమర్శించారు. గత మూడున్నర సంవత్సర కాలంలో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని హంద్రీనీవా జలాలతో ప్రతిచెరువును నింపారని అలాగే పేరూరు డ్యాంకు నీరు తీసుకొచ్చి ఈ ప్రాంతంలో నీటి కరువు లేకుండా చేశారని నియజకవర్గ ప్రజలు వ్యవసాయం చేసుకుంటూ వారి పిల్లలను మంచి చదువులు చదివించుకుంటున్నారని అన్నారు. ఈ అభివృద్ధినిచూసి ఓర్వలేనిపరిటాల శ్రీరామ్ మండలాల్లో పర్యటిస్తూ ప్రశాంతంగాఉన్న గ్రామాల్లో చిచ్చు పెడుతూ కక్షలకు ఆజ్యంపోస్తున్నారని వారి రెచ్చగొట్టేవ్యాఖ్యలను ప్రజలు గమనిస్తున్నారని 2019 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా చిత్తుగా ఓడిపోయారని 2024లో ఘోరంగా ఓటమి తప్పదని తీవ్రంగా విమర్శించారు. గతంలో పరిటాల సునీత వారి సోదరులకు, చిన్నాన్నలకు నియోజకవర్గంలోని ఆరు మండలాలకు ఇన్‌చార్జ్‌లుగా నియమించి ప్రజాధనాన్ని కొల్లగొట్టారని విమర్శించారు. ప్రజలు చైతన్యం చెందారని రెచ్చగొట్టే వ్యాఖ్యలు గమనిస్తున్నారని 2024లో ఘోరంగాఓడిస్తారనిమండల వైకాపా మండల వైసీపీ నాయకులు ఘాటుగా హెచ్చరించారు. జడ్పిటిసి గౌని మారుతి ప్రసాద్, వైసీపీ నాయకులు దాసరి ప్రభాకర్, బులగొండ ముత్యాలప్ప, చిన్న సొప్పలయ్య, బిసి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

కంది పంట కోత ప్రయోగాలు

పంట కోత ప్రయోగాలు చేస్తున్న అధికారులు

కనగానపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త : మండలంలోని తగరకుంట గ్రామంలో శుక్రవారం ఏఎస్ఓ రాజకుమారి ఆధ్వర్యంలో కందికుంట కోత ప్రయోగాలు నిర్వహించారు. అధిక వర్షాలతో కంది దిగుబడి తగ్గిందని అధికారులు అంచనా వేశారు. కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి కృష్ణారెడ్డి, మాబ్ చైర్మన్ వెంకట రాముడు, విఏఏ భార్గవ్‌కుమార్, వైసీపీ నాయకులు ప్రభంజన్‌రెడ్డి, అంజన్‌రెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కురుబ రాజగోపాల్.

గుంతకల్లు, డిసెంబర్ 30 ప్రభాతవార్త : మండల పరిధిలోని అయ్యవారిపల్లి - కదిరిపల్లి గ్రామాల రహదారిలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుంతకల్లుకు చెందిన కురుబ రాజగోపాల్ (34) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడని రూరల్ పోలీసుల సమాచారం. మృతునికి తల్లి,భార్య,ముగ్గురు సంతానం వారు తెలిపిన వివరాల మేరకు.. పాతగుంతకల్లు ప్రాంతంలో నివాసముంటున్న మృతుడు గుంతకల్లు నుండి పామిడి వైపు ద్విచక్రవాహనంలో ప్రయాణిస్తుండగా ప్రమాదవశాత్తు వాహనం అదుపుతప్పి రోడ్డు ప్రక్కనే ఉన్న ఓ చిన్నపాటి గుంతలో పడి మృతి చెందాడన్నారు. సదరు ప్రమాద సమాచారంతో రూరల్ పోలీసులు సంఘటనాస్థలంకు చేరుకుని వివరాలను సేకరిస్తూ కేసు నమోదుతో మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించి మృతదేహంను గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే యత్నాలు సాగిస్తున్నామనా్నరు.

నిద్రగట్టలో ఇదేమి ఖర్మ కార్యక్రమం

ఇదేమీ కర్మ కార్యక్రమం

అమరావురం, డిసెంబర్ 30 ప్రభాతవార్త : మండల పరిధిలో నిద్రగట్ట గ్రామం నందు ఇదేమీ కర్మ కార్యక్రమాన్ని స్థానిక మండల కన్వీనర్ గణేష్ మాజీ జెడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, మాజీ కనీ ్వనర్ శివరుద్రప్ప, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జయకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ రాధమ్మ లోకేష్ ల సమక్షంలో ఇదేమీ కర్మ మన రాష్ట్రానికి అనేక కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వ్యతిరేఖ విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నిత్యవసర సరుకులు పెరగడంతోపాటు అభివృద్ధి శూన్యమన్నారు. తెలుగుదేశం పార్టీ చేపట్టే అభివృద్ధి పథకాలను నిర్వీర్యం చేశారని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమం నందు మిస్ కాల్ రూపంలో పార్టీకి మద్దతును ప్రజల నుంచి స్వీకరించారు. ఇందులో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి జయరామప్ప, క్లస్టర్ ఇంచార్జ్ రవికుమార్, బిసి సెల్ కమిటి సభ్యులు మంజునాథ్, టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి నవీన్‌కుమార్, మాజీ సర్పంచ్ హనుమంతరాయ, గ్రామ కన్వీనర్ జయరామప్ప, రంగనాథ్, మాజీ ఎంపిటిసి పోతురాజు, వెంకటరావు, ఉప సర్పంచ్ నరసింహమప్ప, అలుగుండేగౌడ్, పాండురంగప్ప తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో వైకాపా పాలనపై పోరాటం చేద్దాం

మాట్లాడుతున్న దృశ్యం

అమరాపురం, డిసెంబర్ 30 ప్రభాతవార్త : రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం పాలనపై ప్రజలతో కలిసి టిడిపి నాయకులు, కార్యకర్తలు పోరాటాలు చేద్దామని టిడిపి నాయకులు రిటైర్డ్ ఆర్‌డబ్ల్యుఎస్ అధికారి మల్లికార్జున తెలిపారు.. మడకశిర నియోజకవర్గంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుల మల తిప్పేస్వామి ఆధ్వర్యంలో జరుతున్న ఇదేమీ కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నియోకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రజల మద్దతుతో విజయవంతం అవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.మోరుబాగల్ గ్రామం నందు శుక్రవారం జరిగిన ఇదేమి కర్మ కార్యక్రమానికి టిడిని రామ ఎడె మల్లికార్జున విచ్చేసి విలేకర్లతో మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ప్రజా వ్యతిరేఖ విధానాలతోపాటు రాష్ట్ర అభివృద్ధిని విస్మరించారని తెలిపారు. గ్యాస్, పెట్రోల్, డిజల్‌త

03ATP30_03ATP30.qxd 30-12-2022 PM 11:13 Page 1

సీఎం జగన్ అరాచక పాలనపై సీపిఐ సమర శంఖం

- జగనన్న ఇళ్ల లబ్దిదారులకు 5 లక్షలు ఇవ్వాలి - పెండింగ్‌ప్రాజెక్టులు పూర్తి చేసి పిల్లకాలువలు నిర్మించాలి
- డాక్టర్ స్వామినాథన్ సిఫార్సులు అమలు పరచాలి - సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్

అనంతపురం, డిసెంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో

సీఎం జగన్ పాలన అరాచకాల అక్రమాలు దౌర్జన్యాలతో కొనసాగుతోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్ విమర్శించారు. ఈ మేరకు శుక్రవారం కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో జిల్లా కార్యదర్శి జాఫర్, సహాయ కార్యదర్శిలు నారాయణ స్వామి, మల్లికార్జున, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్‌బాబు సహా పలువురు నాయకులతో కలిసి మీడియా సమావేవం నిర్వహించారు. ముందుగా నెల్లూరు జిల్లా కందుకూరులో జరిగిన టిడిపి కార్యక్రమంలో మృతిచెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ తమ పార్టీ తరపున సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం జగదీష్ మాట్లా డుతూ.. ప్రజల పక్షాన చేపడుతున్న శాంతియుత ఉద్యమాలను సీఎం జగన్ అణచివేస్తున్నాడని ఛలో విజయవాడ, ఛలో అసెంబ్లీ, కడప ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు చేపట్టిన పాదయాత్రలకు అనుమతులు ఇవ్వకుండా అరెస్టులు చేయడమే ఇందుకు నిదర్శనమన్నారు. అంతేకాకుండా అర్ధరాత్రి సమయంలో ప్రతిపక్ష నాయకుల ఇళ్ల వద్దకు పోలీసులను పంపించి భయానక వాతావరణం సృష్టిస్తున్నాడని ఏకరువు పెట్టారు. విశాఖ ఉక్కు సాధనకు 6వందల రోజులకుపైబడి ఉద్యమం కొనసాగుతోందని వారికి సంఘీభావంగా ఈ నెల 23, 24న రాష్ట్ర వ్యాప్తంగా నిరాహార దీక్షలు, 25న జిల్లా కలెక్టరేట్ ఎదుట దీక్షకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. జనవరి 8 నుంచి ఫిబ్రవరి 4 వరకు రాష్ట్రంలో నిపెండింగ్ ప్రాజెక్టు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ప్రతినిధి బృందం పర్యటనకు శ్రీకారం చరుట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, లింగమయ్య, రమణ, రాజేష్ గౌడ్, సంతోష్‌కుమార్, చిరంజీవి, పంచ రామకృష్ణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి జాఫర్

నారా లోకేష్ పాదయాత్రను జయప్రదం చేయండి

- విలేఖరుల సమావేశంలో టిడిపి నాయకులు

పామిడి, డిసెంబర్ 30 ప్రభాతవార్త

వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ జనవరి 27న చిత్తూరు జిల్లా కుప్పం నుండి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టనున్న పాదయాత్రను జయప్రదం చేయాలని ఆపార్టీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, నగరపంచాయతీ మాజీ చైర్మెన్ గౌస్‌ఫీర, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు జింకల రామకృష్ణ, వడ్డేశివ, మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్‌రఫీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం ముందు శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి అన్నివర్గాల ప్రజలు వివక్షతకు, నిర్లక్ష్యానికి గురవుతూ జీవించే హక్కులను కోల్పోతున్నారన్నారు.

ఎన్నికల్లో అనేక హామీ లను గుప్పించి ప్రజల ఓట్లను కొల్లగొట్టి అధికారాన్ని చేపట్టిన జగన్మోహన్‌రె డ్డి ఇచ్చిన హామీలను గాలికొదిలి దనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పాలకుల నిర్లక్ష్య విధా నాలకు బలవుతున్న ప్రజలకు అండగా నిలబడాలన్న ఉద్దేశ్యంతో నేరుగా వారిని కలుస్తూ వారి సమస్యలపై పోరాటం చేసేందుకు నారా లోకేష్ 400 రోజులు 4000 వేల కిలో మీటర్లు రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ ని యోజకవర్గాల్లో యువగళం పేరుతో పాదయాత్రను సాగించనున్నట్లు తెలియజేశారు. ఇప్పటికే ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం ద్వార అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తోం దగా యువగళం పేరుతో నారా లోకేష్ చేపట్టనున్న పాదయాత్ర ద్వార యువ తలో చైతన్యం తీసుకొచ్చేందుకు సన్నద్ధం అవుతున్నారని ఎవరైనా పాద యా త్రలో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్నవారు 9686 296862 నెంబర్‌కు మిస్ కాల్ ఇచ్చి తమ పేరును నమోదు చేసుకుని నారా లోకేష్‌తో కలిసి నడుస్తూ మెరుగైన ఆంధ్రప్రదేశ్ కోసం పాటుపడాలని కోరారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు.

ఇంటర్నేషనల్ తైక్వాండో పోటీలో శ్రీ చైతన్య విద్యార్థి విజయం

పామిడి, డిసెంబర్ 30 ప్రభాతవార్త

పట్టణానికి చెందిన శ్రీ చైతన్య పాఠశాలలో 3వ తరగతి చదువుతున్న వాలీ్మకి గోపాల్ శివకళ్యాణి దంపతుల కుమారుడు వాల్మీకి కేదార్‌సింహా ఇంటర్నేషనల్ తైక్వాండో సభ్ జూనియర్ 18 కేజీల విభాగంలో అత్యంత ప్రతిభను కనబరిచి బంగారు పథకాన్ని సాధించటం గర్వించదగ్గ విషయమని పాఠశాల సిఈఓ సంతోష్‌రెడ్డి, డైరెక్టర్ రమణారెడ్డి పేర్కొన్నారు. బెంగళూరు రియాన్ ఇంటర్నేషనల్ పాఠశాల నందు ఈనెల 28వ తేది నుండి 30వ తేది వరకు జరిగిన మూడవ అంతర్జాతీయ తైక్వాండో పోటీల్లో చాంపియన్షిప్‌లో సభ్ జూనియర్ 18 కేజీల విభాగం, పుంసే విభాగంలో వాల్మీకి కేదార్‌సింహా బంగారు పథకాన్ని సాధించటం అభినందనీయం అని శుక్రవారం పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో వారు తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రానిస్తూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలని సూచించారు. క్రీడల్లో రానిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు స్పోర్ట్స్ కోటాలో 5 శాతం వరకూ ఉద్యోగాల్లో రిజర్వేషన్ లభిస్తుందని తల్లిదండ్రులు గుర్తించి తమ పిల్లలను ప్రోత్సా హాన్ని అందించాలని కోరారు. కేదార్‌సింహా తైక్వాండో క్రీడను అభ్యశి స్తున్నప్పటి నుండి పాల్గొన్న ప్రతి పోటీలో బంగారు పథకాలను సాధించారని ప్రస్తుతం బెంగళూరులో జరిగిన మూడవ అంతర్జాతీయ తైక్వాండో పోటీల్లో చాంపి యన్షిప్‌లో సభ్ జూనియర్ 18 కేజీల విభాగం, పుంసే విభాగంలో తన సాత్తాను చాటుతూ బంగారు పథ కాలను సాధించటం శుభపరిణామం అన్నారు. విద్యార్థి వాల్మీకి కేదార్‌సింహా మున్ముందు జరుగనున్న పోటీల్లో నూ అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తూ విజయాన్ని సాధి ంచి మరిన్ని పథకాలతో అటు పాఠశాల ఇటు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు మంచి గుర్తింపును తీసుకురావాలని సంతోష్‌రెడ్డి, రమణారెడ్డి ఆకాంక్షించారు.

వాల్మీకి కేదార్ సింహా

దేవాలయాల అభివృద్ధికి పాటుపడుతాం
- టిడిపి యువనాయకుడు ఆర్.ధర్మతేజ్‌గౌడ్

పామిడి, డిసెంబర్ 30 ప్రభాతవార్త

ప్రజాసంక్షేమానికి కృషి చేస్తూనే దేవాలయాల అభివృద్ధికి పాటుపడుతామని గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్ తనయుడు టిడిపి యువనాయకుడు ఆర్.ధర్మతేజ్‌గౌడ్ పేర్కొన్నారు. మండల పరిదిలోని ఓబుళాపుంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీ పెద్దమ్మ అమ్మవారి దేవాలయ నిర్మాణానికి శుక్రవారం టిడిపి యువనాయకుడు ఆర్.ధర్మతేజ్‌గౌడ్ రూ.20 వేల విరాళాన్ని అందజేశారు. ఎంత సంపాదించాం అన్నది ముఖ్యం కాదని సంపా దించిన దానిలో లేనివారికి ఎంత ఖర్చు చేశామన్నదే ముఖ్యమని, ప్రజలకు ఉపయోగపడే విదంగా సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టడం ద్వార మానవ జన్మ సార్థకం అవుందన్నారు. ప్రతిఒక్కరూ సేవా దృక్పదాన్ని పెంపొందించుకుంటూ ముందుకు సాగాలని ఆర్.ధర్మతేజ్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఓబుళాపురం గ్రామస్థులు వెంకటేష్, దేవరపల్లి దాసు, నకా ్క రామాంజ నేయులు, నక్కా పామిరెడ్డి, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం అందజేస్తున్న ఆర్.ధర్మతేజ్‌గౌడ్.

గోదాదేవిగా దర్శనమిచ్చిన కన్యకాపరమేశ్వరి అమ్మవారు

పామిడి, డిసెంబర్ 30 ప్రభాతవార్త

శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు భక్తులకు గోదాదేవిగా దర్శనమిచ్చారు. ధనుర్మాస ఉత్సవాల్లో బాగంగా శుక్రవారం శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారిని గోదాదేవిగా అలంకరించి పూజలు చేపట్టారు. వేకువజామున అభిషేకం చేపట్టి శ్రీకృష్ణ, ఆండాల్ అమ్మవార్లకు అష్టోత్తర శతనామావలి పుష్ప పూజలను నిర్వహించారు. లక్ష్మి అష్టకం, ముకుందమాల, భగవద్గీత పఠించారు. అమ్మ వారి విగ్రహాన్ని ప్రాకారోత్సవం చేశారు. మహామంగళహారతి గావించి తీర్థప్రసాదాలను అందజేశారు. దేవాలనానికి విరివిగా తరలివచ్చిన భక్తులు అమ్మ వారిని దర్శించుకుని పూజలు చేపడుతూ అమ్మవారి కృపకు పాత్రులయ్యారు.

అమ్మవారి ప్రాకారోత్సవం చేస్తున్న భక్తులు.

రమణుని భోదనలు సర్వ మానవాళికి ఆదర్శం
- విద్య నృసింహభారతి

బోధనలు చేస్తున్న దృశ్యం

అయ్యప్ప మాలధార స్వాములకు బిక్ష వడ్డిస్తున్న దృశ్యం

అనంతపురం, డిసెంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో

నేను ఎవరు అన్న ప్రశ్నను సోదింకుంటు 17వ ఏటా చితంబరం నుంచి అన్ని బవబందాలు తెంచుకుని తీరునమలైకు వెళ్లిన రమణ మహర్షి జీవితం, వారి భోదనలు నేటి తరానికి ఆదర్శం అని దత్త పీఠాధిపతి విద్య నృశింహా భారతి అన్నారు.

శుక్రవారం సాయిట్రస్టు ఆధ్వర్యంలో రమణ మహర్షి వారి 143వ జయంతి సందర్భంగా హరి హర దేవాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా స్వామి వారు మాట్లాడుతూ.. కొన్ని కోట్ల మందిలో అరుదుగా వచ్చేది రమణలు జీవితం అని వారు మంచి జ్ఞానీ అని వారి నుంచి మనం ఎన్నో విషయాలు తెలుసుకుని మానవాళి కొనసాగించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి మాలధారులకు ఆయన ప్రత్యేక ఉయన్యాసం బోధించి అనంతరం సాయిట్రస్టు వారు నిర్వహిస్తున్న బిక్ష కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప మాలధారులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సాయిట్రస్టు సభ్యులు రాఘవేంద్ర, నారాయణ, హరిహర దేవాలయం సభ్యులు శ్రీధర్, ఆకుల రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో డిసెంబర్ 31న ఎలాంటి ఘటనలకు తావు లేకుండా చర్యలు చేపట్టండి

అనంతపురం క్రైం, డిసెంబర్ 30 ప్రభాతవార్త

డిసెంబర్ 31న ఎలాంటి ఘటనలకు తావు లేకుండా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి ఆదేశాలు జారీ ఈచేశారు. రహదారులపై కేక్ కటింగ్‌లు చేయడం నిషేదమన్నారు. హోటళ్లు, దుకాణాలు, వ్యా పార సంస్థలు నిర్ణీత సమయాల్లోనే కచ్చితంగా మూసివేయాలన్నారు. మద్యంకు అనుమతి లేని ప్రదేశాల్లో మత్తు పానియాలు సేవించినా, అందుకు ఏర్పాటు సమకూర్చినా చట్టపరంగా చర్యలు తప్పవన్నారు. డిసెంబర్ 31వ తేది రాత్రి 30 పోలీసు యాక్టు అమలుఙ్క ఉంటుందన్నారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని సూచించారు. అనంతపురం జిల్లా ప్రజలు శ్రేయస్సు ను దృష్టిలో ఉంచుకుని పోలీసులతో అందరూ సహకరి ంచాలని ఆయన కోరారు.

జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి

సైబర్ అలర్ట్.. జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

అనంతపురం క్రైం, డిసెంబర్ 30 ప్రభాతవార్త

న్యూ ఇయర్ లేదా సంక్రాంతి ఇతర వేడుకల కోసం ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసే అలవాటు ఉందా అయితే మీరు సైబర్ నేరగాళ్ల భారిన పడే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి ఒక ప్రకటన ద్వారా ప్రజలను హెచ్చరించారు. సైబర్ నేరగాళ్లు నూతన సంవత్సరం, ఇతర పర్వదినాలు, వేడుకలను పురస్కరించుకుని ఈ కామర్స్ సంస్థలు ఇచ్చే రాయితీలను ఎరగా చూపి వ్యక్తుల యొక్క వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి సైబర్ నేరాలకు పాల్పడుతున్నారన్నారు. ఈ తరహా మోసాలతో సైబర్ నేరగాళ్లు కొత్త ఏడాది, సంక్రాంతి, తదితర పండుగలను, ఇతర వేడుకలను టార్గెట్ చేసుకుని మోసాలకు ఒడిగడుతున్నారని, కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఎవరైనా ఈ విధంగా మోసపోతే ఆన్‌లైన్ సైబర్ క్రైంలో గానీ, 1930కు ఫిర్యాదు చేయాలని జిలా లెస్పీ ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి

కంది పంట కోత ప్రయోగాలు పర్యవేక్షణ చేసిన అధికారులు

అనంతపురం రూరల్,

డిసెంబర్ 30 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలంలో రైతు లు వేచిన కంది పంట కోత ప్రయోగాలను జిల్లా వ్యవసాయశాఖ అధికారి చంద్ర నాయక్, మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వరప్రసాద్ పర్యవేక్షణ చేశారు. శుక్రవారం రూరల్ పరిధీలోని ఇటుకలపల్లి,ఆకుతోటపల్లి గ్రామాల్లో రైతులు వేచిన కంది పంట దిగుబడిని పది ఇంటు,పది మీటర్లు ప్లాట్ సైజ్‌లో పరిశీలించారు. పరిశీలించిన కంది పంట నుంచి తీసుకున్న కంది కాయాలను ఎండబెట్టీన తరువాత వాటీ దిగుబడిని తూకం వేచి అంచనా వేయడం జరుగుతుందని వారు తెలిపా రు.ఈ కార్యక్రమంలో ఇటుకలపల్లి సర్పంచ్ భాస్కర్‌రెడ్డి,విస్తరణ అధికారి ప్రసాద్, ఏఎస్ఓ కళ్యాణీ,ఎంపిఈఓ అపర్ణ, నాయకులు,రైతులు పాల్గొన్నారు.

కంది పంట దిగుబడిని పరిశీలిస్తున్న జేడి, ఏఓ

చదువుతోనే ఉన్నత భవిష్యత్ - నగర మేయర్ వసీం

అనంతపురం, డిసెంబర్ 30 ప్రభాతవార్త

చదువుతోనే ఉన్నత భవిష్యత్ సాధ్యమవుతుందని నగర మేయర్ మహ్మద్ వసీం విద్యార్థులకు సూచించారు. నగరంలోని రాజేంద్ర పురపాలక ఉన్నత పాఠశాల విద్యార్థులకు రాష్ట్రప్రభుత్వం అందిస్తు్న ట్యాబ్‌లను శుక్రవారం మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీమేయర్ వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్క ర్‌రెడ్డలతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాటాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి విద్యా వ్యవస్థ బలోపేతం కోసం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. నాడునేడు కార్యక్రమ ం ద్వారా పాఠశాలల రూపురేఖలు మార్చడం, విద్యా కానుక ద్వారా పుస్తకాలు, యూనిఫ్యాం, బూట్లు వంటివి అందించడం, అమ్మఒడి ద్వారా రూ. 15 వేలు అందించడం, విద్యా దీవెన, వసతి దీవెన వంటి ఎన్నో కార్యక్రమాలు విద్య వ్యవస్థలో ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రికి దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వెంకటస్వామి, హెచ్ఎం పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నగర మేయర్ వసీం

సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి
- భోజన ఏజెన్సీనిరద్దుచేయాలి - యూనిరవ్సిటీలో విద్యార్థుల సమస్యలు పట్టించుకోని జిల్లా అధికారులు - ఎంపి తలారి రంగయ్యకు వినతిపత్రం అందజేసిన ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ నాయకులు

అనంతపురం, డిసెంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో

నగర శివారులో ఉన్న ఆంధ్ర ప్రదేశ్ సెంట్రల్ యూని వర్సిటీ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఏఐవైఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఎంపి తలారి రంగయ్యను ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు కుళ్లా యి స్వామి, చిరంజీవి, ఆనంద్, సంతోష్‌కుమార్, ఏఐవైఎఫ్ సత్యసాయి జిల్లా కార్యదర్శి బిల్లు కుళ్లాయప్ప మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన చట్టంలో అనంతపురం జిల్లా సెంట్రల్ యూనివర్సిటీ ఇంత వరకు సొంత భవనాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితం సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులు రాత్రి 7 గంటల నుంచిఅర్ధరాత్రి రెండు గంటల వరకు ఆందోళన చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్ర మంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆనంద్, విశ్వ, పవన్, మారుతి, ఏఐవైఎఫ్ నాయకులు మోహన్, దేవా, శ్రీకాంత్, లికిల్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపి తలారిరంగయ్యకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

విద్యాభివృద్ధికి సిఎం జగనన్న పెద్దపీట
ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ సావిత్రిశ్రీనివాసులు.

అనంతపురం రూరల్, డిసెంబర్ 30 ప్రభాతవార్త:

రాష్ట్రంలో విద్యాభివృద్ధికి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేయడం జరుగుతుందని ఉప్పర పల్లి గ్రామ సర్పంచ్ సావిత్రి శ్రీని వాసులు తెలిపారు.అనంత రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోని 8వ తర గతి చదువుతున్న 20 మంది విద్యార్థులకు, హెచ్ఎం రామాంజినేయులకు ఇద్దరు టిచర్లకు వెంకటలక్ష్మి, శోభదేవి, ట్యాబ్‌లను సర్పంచ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నాడు నేడు కింద ప్రభుత్వ పాఠశాల రూపురే ఖలను మార్చి భవిష్యత్ తరాలకు బాటలు వేశా రని అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు కంపుటర్‌లపై అవగాహన ప్పెఓందాలనే ఉద్యశ్యంతో వారికి ట్యాబ్‌లు అందించి విద్యాభివృద్ధికి పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్లు, విద్యార్థులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్ అందజేస్తున్న దృశ్యం

విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి
వైఎస్ ఎంపిపి చియ్యేడు కృష్ణారెడ్డి

అనంతపురం రూరల్, డిసెంబర్30ప్రభాతవార్త:

రాష్ట్రంలో విద్యాభివృద్ధికి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేయ డం జరుగుతుందని వైఎస్ ఎంపిపి చియ్యేడు కృష్ణారెడ్డి, పూలకుంట, చియ్యేడు గ్రామాల సర్పంచ్‌లు తెలిపారు.అనంత రూరల్ మండలం చియ్యేడు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోని 8వ తరగతి చదువుతున్న 57 మంది విద్యార్థులకు, 10 ఉపాధ్యాయులకు, ట్యాబ్‌లను వైఎస్ ఎంపిపి, సర్పంచ్‌లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నాడు నేడు కింద ప్రభుత్వ పాఠశాల రూపురేఖలను మార్చి భవిష్యత్ తరాలకు బాటలు వేశారని అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు కంపుటర్‌లపై అవగాహన ప్పెఓందాలనే ఉద్యశ్యంతో వారికి ట్యాబ్‌లు అందించి విద్యాభివృద్ధికి పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్లు,విద్యార్థులు,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ట్యాబ్‌లు అందుకున్న విద్యార్థులతో వైఎస్ ఎంపిపి, సర్పంచ్‌లు,నాయకులు.

బిసి సంఘం జిల్లా అధ్యక్షులుగా వడ్డే శ్రీనివాసులు
బిసి సమస్యలపై రాజీలేని పోరాటాలు చేస్తాం వడ్డే శ్రీనివాసులు

అనంతపురం రూరల్, డిసెంబర్ 30 ప్రభాతవార్త:

అనంతపురం బిసి సంఘం జిల్లా అధ్యక్షులుగా అనంత రూరల్ మం డలం కెకె కాలనీ పంచాయితీకి చెందిన వైకాపా నాయకుడు వడ్డే శ్రీనివా సులను అదే విధంగా బిసి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తమ్మినేని రాఘవేంద్ర మేదర,రాష్ట్ర అధికార ప్రతినిధిగా సగర నవీన్‌కుమార్,ఉమ్మడి జిల్లా ఇంచార్జ్‌గా బిల్లే మంజునాథ్, అనంత జిల్లా యువజన విభాగం అధ్యక్షులుగా పట్నం నగేష్ కురుబ, శింగణమల నియోజకవర్గ అధ్యక్షులుగా బోయ రామ్మోహన్‌లను ఎంపిక చేసినట్లు బిసి సంఘం జాతీయ అధ్యక్షులు వైఎస్సా సిపి రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఆర్.కృష్ణ య్య మాట్లాడుతూ అనంత జిల్లాలోని బిసి సమస్యలపై పోరాటం చేసి వారి సమస్యలను ఎప్పటికి అప్పుడు సంఘం,నాయకుల దృష్టికి తీసుకవస్తూ బిసిల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని వడ్డే శ్రీనివాసులకు తెలియాజేశారు. ఈ సందర్భంగా వడ్డే శ్రీనివాసులు మాట్లాడుతూ నామీద నమ్మకంతో బిసి సంఘం జాతీయ అధ్యక్షులు వైఎస్సాసిపి రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య అనంత జిల్లా బిసి సంఘం అధ్యక్షులుగా ఆవకాశం కలిపించడం జరిగిందని ఆయన నమ్మకాని వమ్ము చేయకుండా బిసి కులస్థుల సమస్యలను ఎప్పటికి అప్పుడు నాయకుల దృష్టికి తీసుకపోయి బిసిల సమస్యలపై పోరాటాలు చేసి వారి సమస్యలు పరిష్కరానికి కృషి చేస్తాన్నారు. నా ఎంపికకు సహకరించి జిల్లా బిసి సంఘం నాయకులందరికి ధన్యవాదములు తెలియజేస్తున్నాన్ని వడ్డే శ్రీనివాసులు తెలిపారు.

వడ్డే శ్రీనివాసులకు నియమాక పత్రం అందజేస్తున్న ఆర్.కృష్ణయ్య తదితరులు

పోలీసు కుటుంబాల గెట్ టు గెదర్

153 మంది పిల్లలకు రూ.7.6 లక్షలు మెరిట్ స్కాలర్‌షిప్పులు - ఆట పాటలతో హోదాలు మరచిన పోలీసు అధికారులు

స్కాలర్‌షిప్పులు అందజేస్తున్న ఎస్పీలు

అనంతపురం క్రైం, డిసెంబర్ 30 ప్రభాతవార్త

153 మంది పిల్లలకు రూ.7.06 లక్షల మెరిట్ స్కాలర్‌షిప్పులను జిల్లా ఎస్పీ డా.కె.ఫక్కీరప్ప, శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్ సింగ్ అందజేశారు. నిత్యం విధుల్లో బిజీగా ఉండే పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు అనంతపురం జిల్లా ఎస్పీ శుక్రవారం నగరంలోని పోలీసు పరేడ్ మైదానంలో గెట్ టు గెదర్ కార్యక్రమం నిర్వహించారు.సాంస్కృతిక కార్యక్రమాలు, డ్యాన్సులతో మైదానం మారుమోగింది. సిబ్బంది, అధికారులఅనే తారతమ్యం లేకుండా అన్ని కుటుంబాలను ఒక చోట కలిపారు. రక్షక్ ప్రీమరీ స్కూల్ పిల్లలు చేసిన డ్యాన్స్, ఎస్పీ, దిశ డీఎస్పీ ఆర్ల శ్రీనివాసులు పాడిన పాటలు ప్రేక్షకుల్ని మంత్రముగ్ధుల్ని చేశాయి. ఈకార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పాటలు పాడుతున్న ఎస్పీ డా.కె.ఫక్కీరప్ప, డీఎస్పీ ఆర్ల శ్రీనివాసులు →

బి ఉరవకొండ కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ లిమిటెడ్., ఉరవకొండ,నెం.642
ఇ.నెం.642, మెయిన్ రోడ్, ఉరవకొండ - 515812, అనంతపురం (జిల్లా)., ఆం.ప్ర
ఫోన్ : 08496 - 257011, ఇమెయిల్ : ceouctb@gmail.com

అనుబంధం -IV (నిబంధన 8(1)

స్థిరాస్తుల స్వాధీన ప్రకటన (గుర్తుగా)

క్రింది సంతకదారుడు ఛైర్మన్, బి ఉరవకొండ కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ లిమిటెడ్, ఉరవకొండ శాఖకు అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలులోని నిబంధన 3తో చదువుకొనేటా సెక్షన్ 13(2) క్రింద లభించిన అధికారాల ద్వారా దిగువ షెడ్యూలులో చూపి నోటీసులో వివరించిన బకాయి మొత్తాలను సదరు నోటీసు చేరిన తేదీ నుంచి గల 60 రోజులలోగా చెల్లించమని, నోటీసులో వివరించిన రుణగ్రస్తులు మరియు గ్యారంటీదారుడు/ హామీదారులకు

04ATP30_04ATP30.qxd 30-12-2022 PM 10:27 Page 1

మన విద్యార్థులు ఫెయిల్ అయితే మనం ఫెయిల్ అయినట్టే

- పది పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యం - అనంత సంకల్పంపై జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి సమీక్ష

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలు వంద శాతం ఉతీర్ణత లక్ష్యంగా పనిచేయాలని ప్రధానోపాధ్యాయులను జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి ఆదేశించారు. ఏడాది అంతా చదువులు చెప్పిన తర్వాత విద్యా ర్థులు పరీక్ష ఫెయిల్ అయితే ఆ వైఫల్యం వారిది మాత్రమే కాదని గుర్తుం చుకోవాలన్నారు. పది పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు చేపట్టిన అనంత సంకల్పం కార్యక్రమాన్ని తూచాతప్పకుండా అమలు చేయాలన్నారు. గత విద్యా సంవత్సరం కోవిడ్ కారణంగా విలువైన కాలాన్ని కల్పోవడం జరిగిందని, ఈ సారి అలాంటి పరిస్థితి లేదని ప్రతి ఒక్క విదాయర్థి ఉత్తీర్ణుల య్యేలా చూడాలన్నారు. స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో 10వ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు చేపట్టిన అనంత సంకల్పం కార్య క్రమంపై శుక్రవారం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ వంద రోజుల కార్యక్రమంలో భాగంగాఎప్పటికప్పుడు విద్యార్థులకు పరీక్షలు నిర్వహించాలన్నా రు. పరీక్షలు సైతం పబ్లిక్ పరీక్షల తరహాలో పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ డీఈఓ వెంకటకృష్ణారెడ్డి, డీవైఓలు పద్మప్రియ, శంకర్ ప్రసాద్, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిష నర్ గోవిందనాయక్, డీసీఈబీ కార్యదర్శిలోకేశ్వ రరెడ్డి, ఎంఈఓలు ప్రభుత్వ పాఠశాలల ప్ర ధానోపాధ్యాయులు, డీఈ ఓ ఆఫీస్ ఏపిఓ నాగరాజు, సమగ్ర శిక్ష ఏపిఓ నారాయణస్వామి, జిల్లా సైన్స్ అధికారి బాలమురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి - జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

పెనుకొండ, డిసెంబర్ 30 ప్రభాతవార్త

పరిశ్రమల పరిధిలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ ఆదేశించారు. శుక్రవా రం పెనుకొండ, మండలంలోని ఎన్వీహెచ్ గ్రూప్ కంపెనీ, పిసిబి విడిభా గాల తయారీ యూనిట్, పూరిషియా, హుండాయ్ స్టీల్, హుండాయ్ గ్లోవిస్ తదితర పరిశ్రమలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా కలెక్టర్‌ఎన్వీహెచ్ గ్రూప్ పరిశ్రమలో కంపెనీ రిజిస్ట్రర్‌లను పరిశీలించారు. అనంతరం పిసిబి కార్ల విడిభాగాల తయారీ యూనిట్‌ను పరిశీలించి ఫామింగ్ ప్లాట్, ఇంజన్ ప్లాంట్ తదితర విభాగాలను పరిశీలించారు. పూరి షియా పరిశ్రమను పరిశీలించి భద్రతపై పలు సూచనలు, సలహాలు జారీ చేశారు. అనంతరం హుండాయ్ స్టీల్‌లో స్లీట్టింగ్ లింగ్, స్టీరింగ్, బ్లాంకింగ్ విభాగాలను తనిఖీ నిర్వహించారు. హుండాయ్ గ్లోవిస్‌లో టూ వీలర్ విడి విభాగాల సముదాయాలను, కేర్స్ రాక్ ఏరియా, ఇంజన్ ఎక్స్‌పోర్ట్స్ షిప్పింగ్ తదితర విభాగాలను పరిశీలించి ఆయా విభాగాలోల మిషన్ల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఆయా పరిశ్రమలు హెచ్‌ఆర్ మేనేజర్‌లను వివరాల అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా పరిశ్రమల్లో ప్రమాదాల నివారణ కోసం ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడ చిన్న పాటి ప్రమాదం కూడా చోటు చేసుకోకుండా చూసుకోవాలన్నారు. పరిశ్రమలకు ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయ సహకారాలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ చాంద్‌బాషా, ఫాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ కేశవులు, లేబర్ డిప్యూటీ కమిషనర్ రఘు రాములు, పొల్యూ షన్‌కంట్రోల్ బోర్డ్ ఈఈ శంకర్రావు, పరిశ్రమల శాఖ డిడి మహబూబ్‌బాషా, ఎన్వీహెచ్ గ్రూప్ ఎండి సిమోన్ సాంగ్, హెచ్ ఆర్ అడ్మిన్ డైరెక్టర్ సిబి హన్, ప్లాంట్ హెడ్ మంజునాథ్, మెయింటెనెన్స్ హెచ్‌డి సాయికుమార్, హెచ్‌ఆర్ హెచ్‌ఓడి యోగానందరెడ్డి, పూరిషియా ప్లాంట్ మేనేజర్ సంజయ్ పాలింద్, హెచ్‌ఆర్ ప్రవీణ్‌కుమార్, హుండాయ్ స్టీల్ హెచ్‌ఆర్‌లు సాయి మనోజ్, సంగీత, సేఫ్టీ డిపార్ట్‌మెంట్ సోహెల్, హుండాయ్ గ్లోవిస్ సేఫ్టీ అండ్ మెయింటెనెన్స్ హెచ్‌ఓడి వేణుగోపాల్, హెచ్‌ఆర్ మడోనా, హెచ్‌ఆర్ హెచ్‌ఓడి జేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యంత్రాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

వివరాలను తెలుసుకుంటున్న కలెక్టర్

సుపరిపాలనకై జిల్లాలో వినూత్న కార్యక్రమాలు

- నిస్సహాయ రైతులకు అండగా జీవన రేఖ - ప్రజా సమస్యల పరిష్కారానికి ఆరోగ్య అనంతపురం
- కౌలు రైతులసంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు - జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

అనంతపురం, డిసెంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో

జిల్లాలో సుపరిపాలన అందించేందుకు సాంకేతికతను ఉపయోగించి పలు కార్యక్రమాలు చేపడుతున్నామని జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

నిస్సహాయ రైతులకు అండగా జీవన రేఖ : జిల్లాలో నిస్సహాయ రైతులకు అండగా నిలుస్తూ, రైతుల ఆత్మహత్యల నివారణ కోసం స్వచ్ఛంద సంస్థ రెడ్స్ సహకారంతో జీవన రేఖ కార్యక్ర మాన్ని నిర్వహించనున్నామని తెలిపారు. రైతులు వ్యవసాయాన్ని లాభసా టిగా మార్చుకునేందుకు సూచనలు అందించే హెల్ప్ లైన్ నెంబర్లను ఏర్పాటు చేశామన్నారు. 949090080, 08554-297328 నెంబర్లకు డయల్ చేసి రైతులు తమ సమస్యలకు పరిష్కారాలు, సూచనలు పొందవచ్చన్నారు.

7522 మందికి సిసిఆర్‌సి కార్డులు జారీ : జిల్లాలో కౌలు రైతులకు ఇతర రైతులకు వలే ప్రభుత్వ పథకాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జాయింట్ కలెక్టర్ తెలిపారు. బ్యాంకుల్లో మాట్లాడికౌలు రైతులకు రుణాలు ఇప్పించేందుకు ప్రయత్నిసు ్తన్నామన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 7522 మంది కి సిసిఆర్‌సి కార్డులు మంజూరు చేశామన్నారు. సిసి ఆర్‌సి కార్డులు పొందిన వారికి రైతు భరోసాతో పాటు పంటరుణాలు, ఇన్‌పుట్‌సబ్సిడి ఫలాలు దక్కుతా యన్నారు.

ఆరోగ్య అనంతపురం : జిల్లాలో 12 రకాల శాఖల పరిధిలోని సమస్య లన్నింటికీ పరిష్కారం చూపే ఆరోగ్య అనంత పురం యాప్‌ను అందుబాటులోకి తీసుకొ చ్చామని జాయింట్ కలెక్టర్ తెలిపారు. వ్యవసాయశాఖ, పశు సంవర్ధక శాఖ, పౌర సరఫరాల శాఖ, డీఆర్‌డిఏ, డ్రగ్స్, విద్య, ఫుడ్ సేఫ్టీ, ఆరోగ్య శాఖ, ఉద్యానశాఖ, ఐసిడిఎస్, రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ, తూనికలు, కొలతల శాఖల పరిధిలోని సమస్యలను జిల్లా ప్రజలు ఆరోగ్య అనంతపురం యాప్ ద్వారా జిల్లా అధికార యంత్రాంగం దృష్టికి తీసుకురావచ్చన్నారు. సమస్యకు పరిష్కారం ఏ దశలో ఉందో పౌరులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించొచ్చన్నారు.

జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

పెన్షన్ కట్ చేస్తామని వాలెంటీర్ల బెదిరింపు

- ప్రజాస్వామ్యంలో ఉన్నామా.. నియంతృత్వ రాజ్యంలో ఉన్నామా..
- మీడియా సమావేశంలో మాజీ శాసనసభ్యులు ప్రభాకర్‌చౌదరి

అనంతపురం అర్బన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

.పెన్షన్లు కట్ చేస్తామని వాలెంటీర్లు బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఇదేం సంస్కృతి అని మాజీ శాసనసభ్యులు ప్రభాకర్‌చౌదరి ఆరోపించారు. శుక్రవా రం తెలుగు దేశం అనంతపురం అర్బన్‌కార్యాలయంలో మీడియా సమావేశంలో ప్రభాకర్‌చౌదరి మాట్లాడుతూ.. నారా చంద్రబాబునాయుడు ఆదేశాలమేరకు ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నగరంలో రెండవ తేది నుంచి నిర్వహిస్తున్నామని, ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందని పేర్కొన్నారు. పెన్షన్లు తొలగింపు రేషన్ కార్డులు తొలగింపు గ్యాస్, పెట్రోల్, డీజిల్, ఇంటి గుత్త, నీటి పన్ను, పెంపుదలతో సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నట్లు ప్రజలు పేర్కొం టున్నారని తెలిపారు. 26 రోజుల నుంచి ప్రతి రోజు వేలాది ఇల్లు తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటున్నామని తెలిపారు. ఒక్క ఛాన్స్ అని అవకాశం ఇచ్చామని ఇప్పుడు బాధపడుతూన్నమని ప్రజలు పేర్కొంటున్నారన్నారు. ఇప్పుడు బాధపడుతున్నామని ప్రజలు పేర్కొం టున్నారన్నారు. ఉన్నఫలంగా పెన్షన్లురేషన్‌కార్డులు తొలగిస్తుంటే, ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ప్రతిపక్షంగా మాకుందన్నారు. ఎక్కడికి వెళ్లినా ప్రజలు తమ సమస్యలు వినిపిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల నుంచి భారీగా స్పందన వస్తోందన్నారు. ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీకి వస్తున్న ఆదరణ చూసి, అనంతపురం శాసనసభ్యులు వాలెంటీర్లకు చెప్పి ప్రజల ఇళ్ల నుంచి బయటకు రాకూడదని, వస్తే పెన్షన్లుకట్ చేస్తామని బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. అసలు మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా.. నియంతృత్వ రాజ్యంలో ఉన్నామా అన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని, ప్రతిపక్ష నాయకులను బెదిరింపులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. మేము ఆనాడు అడ్డగించి ఉంటే వైఎస్‌జగన్ మోహన్‌రెడ్డి, వైఎస్. రాజశేఖర్‌రెడ్డి పాదయాత్రలు చేసేవారా అన్నారు. ప్రజలు ఆలోచించాలని ప్రజలకే స్వేచ్ఛ లేకపోతే ఎలా అని పేర్కొ న్నారు. లోకేష్ పాదయాత్రను అడ్డుకుంటా మని కొంత మంది పేర్కొంటున్నారని, ఇది ఏమై నా పాలెగాళ్లరాజ్యమా, నియంతృత్వ రాజ్యమా అన్నారు. కేంద్ర ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా భాగమే కదా, రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను సరిదిద్ద వలసిన బాధ్యత కేంద్రంపై ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి

ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాను విడుదల చేసిన కలెక్టర్ నాగలక్ష్మి

అనంతపురం, డిసెంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో

పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎన్నికలు 2023కు సంబంధించి కడప-అనంతపురం-కర్నూలు నియోజకవర్గం యొక్క తుది ఓటరు జాబితా డిసెంబర్ 30న శుక్రవారం ప్రచురించారు. జిల్లాల వారీగా ఓటర్ల వివరాలను పరిశీలిస్తే..

పట్టభద్రుల వివరాలు : కడప-అనంతపురం, కర్నూలు జిల్లాల్లో.. కర్నూలులో మొత్తం 61,684 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో 42,097 మంది పురుషులు కాగా 19586మంది స్త్రీలు ఉండగా 1 మాత్రం థర్డ్ జెండర్ ఉన్నారు. అదే విధంగా నంద్యాలలో మొత్తం 54,803 మంది ఓటర్లు ఉండగా 38,607 మంది పురుషులు, 16192 మంది స్త్రీలు, నలుగురు థర్డ్ జెండర్ ఉన్నారు. అనంతపురంలో మొత్తం 67,665 మంది ఓటర్లు ఉండగా 45,251 పురుషులు 22404 మందిస్త్రీలు 10 మంది థర్డ్ జెండర్, శ్రీ సత్యసాయి జిల ఆలలో మొత్తం 43,007 మంది ఉండగా 29,474 మంది పురుషులు, 13529 మంది స్త్రీలు నలుగురు థర్డ్ జెండర్‌లు ఉన్నారు. వైఎస్ఆర్ జిల్లాలో 81,187 మొత్తం ఓటర్లు ఉండగా 52,189 మంది పురుషులు, 28,990 మంది స్త్రీలు 8 మంది థర్డ్ జెం డర్, అన్నమయ్య జిల్లాలో 20461 మంది ఉండగా అందులో 13,940 మంది పురుషులు, 6515 మందిస్త్రీలు, థర్డ్ జెండర్ 6 మంది ఉన్నారు. ఇందులో మొత్తాన్ని పరిశీలిస్తే అన్ని జిల్లాలో మొత్తం 3,28,807 మంది పట్టభద్రుల ఓటర్లుఉండగా అందులో పురుషులు మాత్రమే 22,1558 మంది ఉండగా స్త్రీలు 1,07 ,216 మంది ఉండగా థర్డ్ జెండర్‌కు సంబం ధించి 33 మంది ఉన్నారు. అదే విధంగా ఉపాధ్యాయుల వివరాలను పరిశీలిస్తే .. కర్నూలు జిల్లా లో మొత్తం 5364 మంది ఓటర్లు ఉండగా 2,983 మంది పురుషులు, 2381 స్త్రీలు ఉన్నారు. నంద్యా లలో మొ త్తం 4402 మంది కాగా 278 5 మంది పురుషులు, 1616 మందిస్త్రీలు ఉండగా ఒకరు థర్డ్ జెండర్ ఉన్నారు. అదే విధంగా అనంత పురం జిల్లాలో మొత్తం 5461 మంది ఓటర్లు ఉండగా పురుషులు 3404 మంది, స్త్రీలు 2055 మంది, ఇద్దరు థర్డ్ జెం డర్ వారు ఉన్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలో మొత్తం 3199 మంది ఉండగా అందులో 2194 మంది పురుషులు, 1005 మంది స్త్రీలు ఉన్నారు. వైఎస్ఆర్ జిల్లాలో మొత్తం 7358 మంది ఉండగా 4344 మంది పురుషులు 3014 మంది స్త్రీలు ఉండగా ఒకరు థర్డ్ జెండర్‌ఉన్నారు. అన్నమయ్య జిల్లాలో మొత్తం 1932 మంది ఓటర్లు ఉండగా 1313 మంది పురుషులు, 619 మంది స్త్రీలు ఉన్నారు. ఇకపో తేమొత్తం ఓటర్లు 27716 మంది ఉండగా అందులో 17023 మంది పురుషులు కాగా, 10689 మంది స్త్రీలు కాగా, నలుగురు థర్డ్ జెండర్‌లు ఉన్నారు. ఈ సందర్భంగా ఓటర్ల వివరాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి లిస్టు విడుదల చేశారు.

ఓటర్ల జాబితాను విడుదల చేస్తున్న జిల్లాకలెక్టర్ నాగలక్ష్మి

కెన్ పాళ్యంలో ఇదేంఖర్మ - పాల్గొన్న మాజీ మంత్రి పరిటాల సునీత

కనగానపల్లి, డిసెంబర్ 30 ప్రభాతవార్త

మండల పరిధిలోని కోనేటినాయుని పాళ్యం గ్రామంలో శుక్రవారం ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమానికి మాజీ మంత్రి పరిటాల సునీత హాజరై మాట్లాడుతూ.. తమ హయాంలో అభివృద్ధి చేశామని ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వం 10 ఎకరాలు పై ఉన్న వారికి పింఛన్లు తొలగిస్తున్నారని ఇలా చేయడం అన్యాయమని అన్నారు. అలాగే ఇంటింటికి వెళ్లి పోస్టర్లను, స్టిక్కర్లను వారికి అందించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ యాతం పోతులయ్య, పాతపాళ్యం సర్పంచు రేవతి రాజాకృష్ణ, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత →

ప్రజా శ్రేయస్సే ముఖ్యమంత్రికి శ్రీరామ రక్ష - ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

బొమ్మనహాల్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

మండల పరిధిలోని కురువ హళ్లి గ్రామంలో శుక్రవారం ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచు.. ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలో గడపగడప కార్యక్రమాన్ని నిర్వహించడానికి విచ్చేసిన ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డికి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పూల వర్షంకురిపించి గజమాలతో సత్కరించారు. ఇంటింటికీ తిరిగి కుటుంబ సభ్యులతో వైఎస్ఆర్ ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు అందాయా లేదా అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రతి సంక్షేమ పథకం అందిందా అని వారికి అడిగి తెలుసుకున్నారు. చిన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. సంక్షేమ పథకాలతోపాటు గ్రామాబి వృద్ధి, ప్రస్తుతం ఇంకా చేయాల్సిన పనులను సైతం ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మాట ఇచ్చి నిలబెట్టుకున్న ఒకే ఒక్క ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మరో సారి జగన్‌ని దీవించాలని వారు ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల కన్వీనర్ ఈశ్వర్‌రెడ్డి, ఎంపిపి యు.పద్మ, వైస్ ఎంపిపి కందేపల్లి రమేష్, జిల్లా స్టీరింగ్ కమిటీ మెంబర్ రామాంజినేయులు, సర్పంచులు హరే సముద్రం తిప్పేస్వామి, ఉంతకల్లు ముక్కన్న, సిద్దలాంపురం సర్పంచు ఆంజినేయ, శ్రీధరఘట్ట యోగేశ్వర్‌రెడ్డి, బొల్లనగుడ్డం గాదిలింగ, వైఎస్ఆర్‌సిపి నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, జయరామిరెడ్డి, వీరన్న గౌడ్, దేవగిరి ఆనంద్, బొమ్మనహాళ్ నాయుడు, దర్గాహొన్నూ రురామకృష్ణ, అరే సముద్రం లక్ష్మినారాయణ, దివాకర్, కోటిరెడ్డి, రాజ్‌కుమార్, బసవరాజు, ఉద్దేహాళ్ వన్నూరుస్వామి, సుదర్శన్, అధికారులు ఎంపిడిఓ శకీలాబేగం, మండల వ్యవసాయ అధికారి అహ్మద్ బాషా, ఈఓపిఆర్‌డి.. మండల సంబంధిత అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

సంక్షేమ పథకాలు అందాయా లేదా అని అడిగితెలుసుకుంటున్న ప్రభుత్వ విప్

మాట ఇచ్చాం..అభివృద్ధి చేస్తున్నాం

- ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించండి - గడపగడప కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలగుండ్ల

గోరంట్ల, డిసెంబర్ 30 ప్రభాతవార్త

పాదయాత్రలో మాట ఇచ్చం, అభివృద్ధి గతంలో ఎన్నడూ లేని విధంగా చేస్తు న్నామని ప్రజలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ పేర్కొన్నారు. మండలంలోని కొండాపురం పంచాయతీలోని రాగిమేకలపల్లి చెరువుకట్ట, మరువపల్లి, చలమయ్యగారిపల్లి గ్రామాల్లో శుక్రవారం ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించగా ప్రతి గ్రామంలో ప్రజలు, మహిళలు పూలవర్షం కురిపిస్తూ మంగళహారతి ఎలతో ఘనస్వాగతం పలికారు. ప్రతి గడపకు వెళుతూ ఆనాడు పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా అమలు చేస్తున్నారని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయా లేదా అంటూ ఇప్పటి వరకు అందిన పథకాల వివరాలను వివరిస్తూ ఇంకా సమస్యలు ఏమైనా వుంటే పరిష్కంచడానికి ప్రభుత్వం కట్టుబడి వుందని తప్పనిసరిగా అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్దిదా రులందరికి అందచే స్తామని ఆయన హామి ఇచ్చారు. ఈ కార్య క్రమంలో ఎంపిడిఓ రఘు నాథగు ప్తా, తహశీల్దార్ రంగనాయకులు, ఎఒ మహబూబ్‌బాష, ఎంపిపి ప్రమీల మూర్తి, మండల కన్వీనర్ లక్ష్మీ నరసప్ప, పట్టణ కన్వీనర్ ధనంజయరెడ్డి, జిల్లా సెంట్ర ల్ బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి నాగభూషణంరెడ్డి, మండల అగ్రి అడ్వైజరీ కమిటీ చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, సర్పం చులు అనిత వెంకట రమణ, అశ్వర్థరెడ్డి, ప్రభాకర్‌స్వామి, ఉపస ర్పంచు రాజారెడ్డి, బుల్లెట్ బాబు, శ్రీనివాసులు, రంగారెడ్డి, చిట్టా తులసికుమార్, ఇదయ తుల్లా, అతావుల్లా, మిక్చర్ కృష్ణారెడ్డి, జయచంద్రారెడ్డి, నరేంద్రరెడ్డి, సుధాకర్‌రెడ్డి, బయపరెడ్డిలతో పాటు ఎంపిటిసిలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న అందిస్తున్న పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే

ఉరవకొండ టౌన్ బ్యాంకు మేనేజింగ్ కమిటీ ఎన్నికలకు మోగిన నగారా

-ఎన్నికల అధికారిగా జి.కె.బాలగంగాధర్ నియామకం - జనవరి 21న నామినేషన్ల స్వీకరణ, 29న ఎన్నికలు

ఉరవకొండ, డిసెంబర్ 30 ప్రభాతవార్త

ఉరవకొండ కో ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ మేనేజింగ్ కమిటీ ఎన్నికలకు నగారా మ్రోగింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఉత్తర్వులు వెలువరించారు. ఎన్నికల అధికారిగా సబ్ డివిజినల్ కో ఆపరేటివ్ ఆఫీసర్ జి.కె.బాలగంగాధర్‌ను నియమించగా శుక్రవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. బ్యాంకు పాలకవర్గం పదవీ కాలం ముగిసి 6 నెలలు కావస్తున్నా ఎన్నికలు నిర్వహించకపోవడంపై ఈనెల 10వ తేదీన 'వార్త'లో "టౌన్ బ్యాంకు ఎన్నికల నిర్వహణపై నీలినీ డలు..?!" అన్న శీర్షికన ప్రత్యేక కథనం వెలువడటంతో అధికారులు స్పందించి ఉత్తర్వులు వెలువరించారు. బ్యాంకు ఎన్నికల ప్రక్రియలో భాగంగా జనవరి 6న ఓటు వేయడానికి అర్హులైన సభ్యుల జాబితా ప్రచురణ జరుగనుంది. 13వ తేదీలోపు అర్హులైన సభ్యుల నుండి క్లైములు, అభ్యంతరాలను స్వీకరించనున్నారు. 16న ఓటు వేయ డానికి అర్హులైన సభ్యుల తుది జాబితా విడుదల చేయనుండగా, 17న ఎన్ని కల నోటిఫికేషన్ విడుదల చేస్తారు. 21న నామినేషన్ల స్వీకరణ జరుగ నుం డగా, 23న నామినేషన్ల ఉపసంహరణ, 29న 11 మంది డైరెక్టర్ స్థానా లకు పోలింగ్ జరుగనుంది. బ్యాంకుకు 2017 జూన్ 18న ఎన్నికలు జరుగ గా పాలకవర్గం పదవీకాలం ఈ ఏడాది జూన్ 23తో ముగిసిన విషయం తెలిసిందే. దీంతో గుత్తి ఎన్‌డీఎల్‌ఓ పర్సన్ ఇంచార్జ్‌గా కొనసాగుతున్నారు. ఇదిలా ఉండగా ఉరవకొండ టౌన్ బ్యాం కులో 4,832 మంది సభ్యులు ఉండగా వారి షేరు మొత్తం 80 లక్షల రూ పాయలు ఉంది. బ్యాంకులో 9.22 కోట్ల రూపాయల డిపాజిట్లు ఉండగా 5.41 కోట్ల రూపాయలు రుణాలు ఇచ్చారు. రిజర్వు బ్యాంకులో 3.4 కోట్ల రూపాయలు సెక్యురిటీ డిపాజిట్ ఉండగా ప్రస్తుతం బ్యాంకు 2.06 కోట్ల రూపాయలు నష్టాల్లో ఉంది. బ్యాంకు నష్టాల్లో ఉండటంతో బ్యాంకు ద్వారా కొత్తగా రుణాల మంజూరును పూర్తిగా నిలిపి వేయగా ప్రస్తు తం రుణాల రీకవరి మాత్రం కొనసాగుతోంది. బ్యాంకును విశాఖపట్టణం టౌన్ బ్యాంకులో విలీనం చేయడానికి ప్రక్రియ మొదలవ్వగా గత కొన్ని నెలలుగా కొనసాగుతోంది. ఈ ప్రక్రియ పూర్తి కావడానికి మరో 6 నెలల గడువు పట్టే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. జనవరిలో ఎన్నికలు పూర్తి అయినా బ్యాంకును విశాఖపట్టణం బ్యాంకులో విలీనం చేస్తే పాలకవర్గం రద్దు అవుతుందా లేక కొనసాగుతుందా అన్న విషయమై స్పష్టత కరువైంది.

ఉరవకొండ కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు

ఈనెల 10వ తేదీన వెలువడిన ప్రత్యేక కథనం

పార్టీలో మాకు ఇచ్చే గౌరవం ఇదేనా..

- మమ్మల్ని కాదని కన్వీనర్లను ఎలా నియమిస్తారు - అసమ్మతి కౌన్సిలర్లు

హిందూపురం టౌన్, డిసెంబర్ 30 ప్రభాతవార్త

వార్డు సచివాలయం పరిధిలో కన్వీనర్ల నియామకం తమ ప్రమయేం లేకుండా జరుగుతోందని పార్టీలో మాకు ఇచ్చే గౌరవం ఇదేనా అంటూ అధికారపార్టీ అసమ్మతి కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో కౌన్సిలర్లు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ ప్రతిపక్షంలో వున్నప్పుడు ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించి కేసులు పెట్టించుకుని నేటికి కోర్టుల చుట్టూ తిరుగుతున్నామని పార్టీ కోసం కష్టపడిన వారికి కనీస గౌరవంలేదని కౌన్సిలర్లను, నాయకులకు కార్యక్రమానికి కూడా పిలవరన్నారు. అసలు మేము పార్టీలో వున్నామా లేదా అన్న సందేహం కలుగుతోందని మేమంతా జగనన్న సైనికులమని పార్టీ కోసం కష్టపడతామని, 2024లో జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిని చేయడమే మా లక్ష్యమన్నారు. అయితే మమ్ములను కలుపుకుని పోయేవారు లేరని నియోజకవర్గం ఇన్‌చార్జ్ నిర్ణయాలు పార్టీని భ్రష్ట పట్టించే విధంగా వున్నాయని ఆరోపించారు. 2024 లో హిందూపురంలో వైకాపా జెండా ఎగురవేయాలనే ఆకాంక్ష మీకు వుంటే అందరిని కలుపుకుని పోవాలని ఎంఎల్‌సి కి సూచించారు. పార్టీ అధికా రంలో వున్నప్పుడూ కూడా తమపై కేసులు పెడుతూ ఇబ్బ ందులకు గురిచేస్తున్నారన్నారు. మమ్ములను కాదని వార్డు పరి ధిలోని కన్వీనర్ల నియామకం చేపడితే అంగీకరించమని ఈ విష యాన్ని పార్టీ పెద్దల దృష్టికి తీ సుకెళతామని వారు తెలిపారు. ఈ సమావేశంలో అధికా రపార్టీ కౌన్సిలర్లు శివ, ఆసి